ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 13 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 66
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

### డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా?

డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర



## ఈ నెల 15న శుభాంశు శుక్లా రాక

- తొలుత 7 రోజులపాటు క్వారంటైన్‌లో
- ఆ తర్వాతే బాహ్య ప్రపంచంలోకి
- శుభాంశు శుక్లాతోపాటు ఇతర వ్యోమగాములు భూమికిపైకి తిరిగివచ్చిన తర్వాత వారం రోజులపాటు క్వారంటైన్‌లో



## ఉపాధి కల్పనపై ప్రభుత్వ దృష్టి

- గత 11 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించింది
- "సంక్షేమ పథకాల ద్వారా మా ప్రభుత్వం పేదలకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించింది
- 10 కోట్లకు పైగా కొత్త ఎల్‌పీజీ కనెక్షన్లు అందించింది
- రూఫ్‌టాప్ సోలార్ వంటి కార్యక్రమాలతో లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించింది.

# ఒకే రాజ్యం.. ఒకే రాజ్యాంగం

- 75 ఏళ్లుగా దేశం చెక్కుచెదరకుండా ఉండటానికి దృఢమైన రాజ్యాంగమే కారణం
- సీజేఐ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్
- అంతర్గత సంఘర్షణలు ఎన్ని ఎదురైనా రాజ్యాంగం వల్లే తట్టుకొని నిలబడ్డాం
- ఓయూలో 'భారత రాజ్యాంగం: అంబేద్కర్ పాత్ర'పై ప్రసంగం
- రాజ్యాంగ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెల్లడి
- అంబేద్కర్ పోస్టల్ కవర్ విడుదల.. పాల్గొన్న జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ సుజోయ్‌పాల్



**సూర్య న్యూస్ హైదరాబాద్**

అమెరికాలో రాష్ట్రంలో ఒకటి.. దేశంలో మరొకటి ద్వంద్వ పౌరసత్వం ఉంటుందని.. మన దేశం (రాజ్యం)లో అది సాధ్యం కాదని.. ఒకే దేశం-ఒకే రాజ్యాంగం మనదని బాబా సాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యానించారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేర్కొన్నారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు ఎలా పనిచేయాలో ఆయన రోడ్‌మ్యాప్ వేశారన్నారు. 75 ఏళ్లుగా ఇలా చెక్కుచెదరకుండా ఉన్నామంటే అందుకు దృఢమైన రాజ్యాంగమే కారణమని చెప్పారు. భవిష్యత్ అవసరాల మేరకు రాజ్యాంగ సవరణ అనివార్యమంటూనే ప్రాథమిక హక్కుల రక్షణ బాధ్యతను సుప్రీంకోర్టుకు అప్పగించారని వెల్లడించారు. భారత రాజ్యాంగం: అంబేద్కర్ పాత్ర - మిగతా 2లో

## భారాస, భాజపాలకు బీసీలపై చిత్తశుద్ధి లేదు



- రిజర్వేషన్ల పెంపును అభినందించకపోగా అనుమానాలా?
- పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధ్వజం
- గతంలో ఎన్నో బిల్లుల విషయంలో కేంద్రంలోని భాజపాకు భారాస మద్దతిచ్చింది
- ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు మేలు జరిగే నిర్ణయం తీసుకుంటే మాత్రం నోరు విప్పడం లేదు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

భారాస, భాజపాలకు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీసీలకు లాభం చేకూర్చే కులగణన, రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలపై అభినందనలు తెలపడానికి మాజీ సీఎం కేసీఆర్‌కు మనసు రావడంలేదని ధ్వజమెత్తారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం - మిగతా 2లో

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ దొందూ దొందే



- కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- భాజపా నేతృత్వంలోని ఎన్‌డీయే మాత్రమే కేరళ ప్రగతికి బాటలు వేయగలదు
- దక్షిణాదిని బలోపేతం చేయకుండా వికసిత భారతాన్ని సాధించడం సాధ్యం కాదు

# పదేళ్ల తర్వాత.. కొత్త రేషన్‌కార్డులు



- సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో రేపు సీఎం రేవంత్‌రెడ్డితో పంపిణీ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన, ఇస్తున్న కార్డులు 5,61,343
- ఈ కార్డుల పంపిణీతో రాష్ట్రంలో 84 శాతం మందికి ప్రయోజనం

**సూర్య న్యూస్ హైదరాబాద్**

రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత అధికారికంగా సోమవారం కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్‌కార్డులు జారీ చేయనున్నారు. మంత్రులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తదితరులు ఈ సభలో పాల్గొంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ జనవరి 26 తర్వాత మొదలైన కొత్త కార్డుల జారీ ప్రక్రియ నిరాటంకంగా సాగుతోంది. ఇప్పటి వరకు కొత్తగా జారీ చేసిన, చేస్తున్న కార్డుల సంఖ్య 5,61,343. పాత కార్డుల్లోని డూప్లికేట్ పేర్లు తొలగించిన తర్వాత.. ప్రస్తుతం కార్డుల్లో సభ్యుల సంఖ్య 3,09,30,911గా తేల్చారు. పదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం రేషన్‌కార్డుల స్థానంలో జాతీయ ఆహారభద్రత చట్టం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ) కింద ఆహార భద్రత కార్డులను జారీ చేసింది. అప్పట్లో రాష్ట్రంలో సుమారు 55 లక్షల కార్డులను మాత్రమే కేంద్ర ప్రభుత్వం - మిగతా 2లో



## భద్రాద్రి వారధి.. 60 ఏళ్లు

- గోదావరి పాత వంతెనపై లక్షలాది వాహనాల రాకపోకలు
- ఎన్ని వరదలు వచ్చినా తట్టుకున్న నిర్మాణం
- కొత్త వంతెన నిర్మించాక తగ్గిన ఒత్తిడి
- పాత వంతెనకు నేటితో 60 ఏళ్లు పూర్తి

**సూర్య న్యూస్ హైదరాబాద్**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి రావాలంటే ఏళ్ల క్రితం అనేక కష్టాలు ఎదురయ్యేవి. వాహనాల రాకపోకలు సరిగ్గా లేక.. మధ్యలో గోదావరి దాటాలంటే ప్రాణాలకు తెగించాల్సి వచ్చేది. ఏటా శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులు భద్రాచలం గోదావరి అవతల బూర్గంపాడు మండలం గొమ్మూరు నుంచి కాలినడకన, ఆపై పడవలో ప్రయాణించేవారు. అలా వస్తున్న 150 మంది భక్తులు - మిగతా 2లో

## ఒక ఆడియో.. పలు ప్రశ్నలు



- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరిన్ని చిక్కుముడులు
- ఉద్దేశపూర్వకంగా ఫ్యూయల్ స్విచ్‌ను ఆఫ్ చేశారా?
- తరువాత గమనించి మళ్లీ వెంటనే ఆన్ చేశారా?
- పూర్తి ఆడియో విడుదల చేయకపోవడంపై అనుమానాలు

# ఒకే రాజ్యం.. ఒకే రాజ్యాంగం..

-మొదటిపేజీ తరువాయి

అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగ రూపకల్పన సమయంలో అంబేద్కర్ ఆలోచనా సరళిని లోతుగా విశ్లేషించారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేరాలని.. రాజ్యాంగ విలువలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో అంతర్గత సంఘర్షణలు ఎన్ని వచ్చినా మన రాజ్యాంగం వల్లే బలంగా తట్టుకొని నిలబడగలిగామని చెప్పారు.

**నేరుగా 'సుప్రీం'ను ఆశ్రయించే వెసులుబాటు..**

'భవిష్యత్తు అవసరాల రీత్యా రాజ్యాంగ సవరణకు అంబేద్కర్ అనుమతించారు. ఆ స్ఫూర్తితో పనిచేయాల్సిన అవసరం ఉంది. అతి సమైక్య, అతి కేంద్రీకృత రాజ్యాంగాన్ని అంబేద్కర్ వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాజ్యాంగ ఆత్మలా, రక్షణ కవచంలా ఆర్టికల్ 32 పౌర హక్కులకు భంగం కలగకుండా కాపాడుతోంది. పరిష్కార మార్గాలు లేని హక్కులున్నా ఉపయోగం లేదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని మరిచిపోవద్దు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించే వెసులుబాటును రాజ్యాంగం కల్పించింది. అమెరికాలో ద్వంద పౌరసత్వం అమల్లో ఉన్నా.. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంతోపాటు సమాఖ్య పౌరసత్వం ఉంది. అందుకు భిన్నంగా రాష్ట్రాలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చేలా బలమైన ప్రజాస్వామ్య రాజ్యంగా పటిష్టపరిచే ఒకే దేశం ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ అమల్లోకి తీసుకురావడం గర్వించదగిన విషయం. 1973లో ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులపై ఘర్షణ వచ్చింది. దీనిపై 13 మంది న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టమైన ఉత్తర్వులిచ్చింది. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు కలిసే పనిచేస్తాయని తేల్చిచెప్పింది. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలకు కూడా రోడ్‌మ్యాప్ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎనలేనిది'అని సీజేఐ జస్టిస్ గవాయ్ వివరించారు. త్వరలోనే మళ్లీ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వచ్చి ఎక్కువ సమయం కేటాయిస్తానని ప్రసంగాన్ని ముగించారు.

**అంబేద్కర్‌కు హైకోర్టు సీజేగా ఆఫర్..**




సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ ప్రసంగిస్తూ 'హైదరాబాద్ నా సొంత నగరం. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్నా. నా సొంత నగరంలో నా వర్సిటీకి సీజేఐ రావడం, ఈ కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం హర్షణీయం. అంబేద్కర్‌కు హైదరాబాద్‌తో అనుబంధం ఉంది. సామాజిక న్యాయ పోరాటంలో భాగంగా అంబేద్కర్ భాగ్యనగరాన్ని సందర్శించారు. నిజాం నవాబ్ ఆయన్ను కలసి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండాలని కోరారు. అయితే ఆ ఆఫర్‌ను అంబేద్కర్ సున్నితంగా తిరస్కరించారు. మన దేశ రాజ్యాంగం ఎంతో గొప్పది.. ఔన్యతమైనది'అని వెల్లడించారు. అంబేద్కర్‌తో హైదరాబాద్‌కు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేశారు. ఇక్కడ జరిగిన సామాజిక ఉద్యమాలకు ఆయన మద్దతు ప్రకటించారన్నారు. అంబేద్కర్ తన ఆత్మకథలో హైదరాబాద్ ఉద్యమాలు, సామాజిక న్యాయం సహా అనేక విషయాలను పొందుపరిచారని వివరించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ ప్రసంగిస్తూ 1947 అక్టోబర్‌లో రాజ్యాంగ ముసాయిదా సిద్ధమైందని.. రెండున్నరేళ్ల చర్చలు, భేటీల తర్వాత 1949 నవంబర్‌లో తుదిరూపు వచ్చిందన్నారు.

**బీఆర్ గవాయ్ తండ్రి అంబేద్కర్‌కు సన్నిహితుడు..**

అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి ప్రసంగిస్తూ 1953 జనవరి 12న అంబేద్కర్‌కు ఓయూ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. ఇది ఓ భారతీయ విశ్వవిద్యాలయం ఆయనకు ప్రదానం చేసిన తొలి డాక్టరేట్ అని చెప్పారు. బీఆర్ గవాయ్ తండ్రి ఆర్ఎస్ గవాయ్ అంబేద్కర్‌కు అత్యంత సన్నిహితుడని.. దాదా సాహెబ్ గవాయ్‌గా ఆయన సుపరిచితుడన్నారు. విద్యావేత్త, రాజకీయ నేత, సామాజిక కార్యకర్తగానే కాకుండా పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేశారన్నారు. ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ... 108 ఏళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రగతిని నివేదించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, రిజిస్ట్రార్ జనరల్ (ఎఫ్ఏసీ) గోవర్ధన్‌రెడ్డి, ఏఏజీలు ఇమ్రాన్‌ఖాన్, తేరా రజనీకాంత్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితేందర్ కుమార్ నాయక్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పోస్టల్ కవర్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్ విడుదల చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.

# పదేళ్ల తర్వాత.. కొత్త రేషన్‌కార్డులు

-మొదటిపేజీ తరువాయి

జారీ చేయగా, ఎన్ఎఫ్ఎస్ఏ కార్డులతో సంబంధం లేకుండా మరో 30 లక్షల కార్డులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. తర్వాత జరిగిన పరిణామాల్లో అప్పుడప్పుడు జారీ చేసిన కార్డులు, తొలగించిన కార్డులు పోగా 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి రాష్ట్రంలో 89.95 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన తర్వాత జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కొత్త కార్డుల జారీ ప్రకటన చేశారు. అప్పటి నుంచి మే 23వ తేదీ వరకు కొత్తగా 2.03 లక్షల కార్డులు జారీ అయ్యాయి. ఆ తర్వాత 24 మే నుంచి ఇప్పటి వరకు మరో 3.58 లక్షల కార్డులను ఆన్‌లైన్‌లో జారీ చేశారు. దీంతో ఇప్పటి వరకు జారీ చేసిన కార్డుల సంఖ్య 5,61,343గా తేల్చారు. దీంతో రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డుల సంఖ్య 95,56,625గా పౌరసరఫరాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త సభ్యులను చేర్చుకుంటూ, పాత రేషన్‌కార్డుల్లోని ఉమ్మడి కుటుంబాల్లో పెళ్లిళ్లు అయిన వారిని, ఇళ్లల్లో లేని వారిని తొలగించగా, రాష్ట్రంలో రేషన్ పొందేందుకు అర్హులుగా 3.09 కోట్లుగా నిర్ధారించినట్టు పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

**పది జిల్లాల్లో అత్యధిక కార్డులు**

పది జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఎక్కువగా పంపిణీ చేయబోతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 50,102 కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయి. ఆ తర్వాత కరీంనగర్‌లో 31,772 కొత్త కార్డులను ఇవ్వబోతున్నారు. కొత్త కార్డుల జారీ తర్వాత అత్యధికంగా 6,67,778 రేషన్‌కార్డులు ఉన్న జిల్లాగా హైదరాబాద్, అతి తక్కువ కార్డులు కలిగిన జిల్లాగా 96,982 కార్డులతో ములుగు ఉంది.

**5,61,343 కార్డుదారులకు ప్రయోజనం : మంత్రి ఉత్తమ్**

రాష్ట్రంలో కొత్తగా 5,61343 రేషన్‌కార్డులు అందజేస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. తద్వారా 45,34,430 మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత ఇంత పెద్ద ఎత్తున రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం తమదేనని వెల్లడించారు. పాతకార్డుల్లో పేర్ల చేర్పు ద్వారా మరో 28,32,719మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

# సృజనాత్మకతతోనే ఉన్నత శిఖరాలకు..

హైదరాబాద్

న్యాయవాద వృత్తిలో నైపుణ్యంతోపాటు సృజనాత్మకత అవసరమని, అవి పాటించినవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. వర్ణ వివక్ష, సామాజిక వివక్షపై పోరాడిన న్యాయవాదుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని యువ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. న్యాయవాద వృత్తిలో అడ్డంకులుంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు.

న్యాయవ్యవస్థలో విశ్వాసం, నిబద్ధత, ప్రజా సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ షామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ బీఆర్ గవాయ్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, నల్సార్ చాన్స్‌లర్, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజేఐ పలుసూచనలు, సలహాలు ఇచ్చారు.

**విదేశీ విద్యపై మోజు వద్దు..**

'నల్సార్ అంటే విద్యా నైపుణ్యం మాత్రమే కాదు.. చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత. దేశంలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే మెరుగ్గా ప్రమాణాలు పాటిస్తున్నాయి. కొత్త ప్రపంచం, సాంకేతిక పరిణామాలకు ప్రతిస్పందనగా వృత్తి అభివృద్ధి చెందుతున్నా.. ఇంకా బలమైన పునాదులు అవసరం. సహచరుల ఒత్తిడి కారణంగా విదేశీ విద్యపై మోజు పెంచుకోవద్దు. అంతర్జాతీయ అర్హతతోనే ఎదుగుదల సాధ్యమన్నది అవాస్తవం.

దేశంలో నాణ్యమైన విద్యకు కొదవలేదు. కొందరు ఆర్థిక భారమైనా విదేశాలకు వెళ్లాలని భావించడం సరికాదు. అది ఆ కుటుంబాలను అప్పుల్లో మునిగేలా చేస్తుంది. ఎల్ఎల్‌బీతోనే ఆగిపోకుండా ఎల్ఎల్ఎం సహా ఉన్నత చదువులపై దృష్టి సారించాలి. కోర్టు, కక్షిదారుల ముందు న్యాయవాదులు తమను తాము నిరూపించుకునేందుకు నిరంతరం కష్టపడాలి. న్యాయస్థానం ఇచ్చే తీర్పులపై అవగాహన పెంపొందించుకోవాలి. అప్పుడే సమర్థవంతమైన న్యాయవాదిగా నిలబడగలుగుతారు' అని సూచించారు.



**నిబద్ధతతో ముందుకు సాగాలి..**

విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు, సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉందని వర్సిటీ వీసీ శ్రీకృష్ణదేవరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద ప్రత్యేక కోర్టుల ఆధునీకరణపై కేంద్రంతో కలిసి పని చేశామని చెప్పారు. డిగ్రీలు అందుకుని వెళ్తున్న విద్యార్థులు నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా డిగ్రీలు పూర్తి చేసుకున్న పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎం, ఎంబీఏ, ఎంఏ (పన్ను చట్టాలు), ఎంఏ (క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్), బీఏ ఎల్ఎల్‌బీ(హానర్స్), బీబీఏ (హానర్స్), బీబీఏ, పీజీ డిప్లొమా ప్రోగ్రామ్ విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జస్టిస్ బీఆర్ గవాయ్, రేవంత్‌రెడ్డి పసిడి పతకాలు ప్రదానం చేశారు. అత్యధికంగా ఇషికా గార్గ్ 8, ఖండేకర్ సుకృత్ శైలేంద్ర 7, అర్చిత సతీశ్ 6 పతకాలు సాధించారు. రెండు వీసీ మెడల్స్‌తో కలిపి మొత్తం 58 బంగారు పతాకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శామ్‌కోషి, జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ.నరసింహారెడ్డి, అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్‌రెడ్డి, వర్సిటీ రిజిస్ట్రార్ కె. విద్యుల్లతారెడ్డి, కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ (ఐఏఎస్) తదితరులు పాల్గొన్నారు. స్నాతకోత్సవం సందర్భంగా సీజేఐతో సీఎం రేవంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

ఏఐతో సత్వర న్యాయం సాధ్యమే..

'ఏటా న్యాయవాద విద్యలోకి వచ్చే వారు పెరుగుతున్నారు. అయితే, వృత్తిలో నైపుణ్యం పెంచుకున్నవారే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు. దేశానికి ఉత్తమ న్యాయవాదుల అవసరం ఎంతో ఉంది. మనదేశం ఎదుర్కొంటున్న చట్టపరమైన సవాళ్లకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైంది. సరై న పద్ధతిలో ఉపయోగిస్తే సత్వర న్యాయం అందించేందుకు దోహదం చేస్తుంది. స్నేహితులు, కుటుంబం, పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం, ఊహ.. ఈ ఐదు అంశాలు ఎప్పు డూ చెక్కుచెదరకుండా చూసుకోవాలి'అని ఉద్బోధించారు.

## భారాస, భాజపాలకు బీసీలపై చిత్తశుద్ధి లేదు

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాన్ని విపక్షాలు అభినందించకపోగా, అనుమానాలు వ్యక్తం చేయడం దురదృష్టకరం. తెలంగాణ ఓబీసీ సమాజం వారి వైఖరిని గమనిస్తోంది. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో కేంద్రంలోని భాజపాకు భారాస మద్దతిచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు మేలు జరిగే నిర్ణయం తీసుకుంటే మాత్రం నోరు విప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచితే, అది తన విజయమని ఎమ్మెల్సీ కవిత చెప్పడం హాస్యాస్పదం' అని మహేశ్‌కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.క ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షిస్తు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రితేష్‌రావు ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో సంబరాలు జరిగాయి.

**దక్షిణ తెలంగాణకు భారాస ద్రోహం: ఎంపీ చామల**

దక్షిణ తెలంగాణకు గత భారాస ప్రభుత్వం ద్రోహం చేసిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేతలకు ఇరిగేషన్ మీద అవగాహన లేదని, చర్చించడానికి అసెంబ్లీ సమావేశాలు పెట్టాలంటూ మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చేసిన సవాల్‌కు చామల స్పందించారు. ప్రజా సమస్యల పట్ల పోరాటం చేయలేని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. కృష్ణా జలాలు ఏపీ మళ్లించుకుపోతుంటే హరీశ్‌రావు ఎందుకు మాట్లాడలేదన్నారు. పీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్‌గా డా.ఎం.రాజీవ్ నియామకం: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్(మెడికల్ అండ్ హెల్త్ విభాగం) చైర్మన్‌గా సూర్యాపేటకు చెందిన డా.ఎం.రాజీవ్ నియమితులయ్యారు.

## భాజపా మద్దతు లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదు

హైదరాబాద్

భారాస నాయకులు కేసీఆర్‌ను తెలంగాణ ఉద్యమ పితామహుడిగా.. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ భాజపా మద్దతు లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భాజపా రాష్ట్ర లీగల్ సెల్ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు తాను సీనియర్ న్యాయవాది ప్రకాశ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు కలిసి తెలంగాణ బిల్లు కాపీలతో అరుణ్ జైట్లీని కలిశామని, ఆయన సూచనలతో సుష్మా స్వరాజ్‌ను కలిసి చర్చించాక, ప్రకాశ్ జావడేకర్‌తో భేటీ అయ్యామని వివరించారు. తెలంగాణ బిల్లు పాస్ చేసే ప్రక్రియలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. సమావేశంలో భాజపా లీగల్ సెల్ కన్వీనర్ రామారావు, సభ్యులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. రామచందర్‌రావు ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాధవ్ 'భారత సాంస్కృతిక వైభవం' చిత్ర పటాన్ని బహూకరించారు.

## భద్రాద్రి వారధి.. 60 ఏళ్లు



-మొదటిపేజీ తరువాయి

ఒకసారి నీట మునగడంతో.. వారధి నిర్మాణం ఆవశ్యకతను పాలకులు గుర్తించారు. ఈ మేరకు గోదావరిపై నిర్మించిన తొలి వంతెనకు ఈనెల 13వ తేదీతో 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కథనమిది.

**ఆ ప్రమాదంతో నిర్మాణానికి అడుగులు**

1959లో శ్రీరామనవమి ఉత్సవాలకు భక్తులు రెండు పడవలను కట్టుకుని గోదావరి నదిపై ప్రయాణం ప్రారంభించారు. అయితే, వరద ఉధృతితో వారి పడవలు మునిగిపోగా.. సుమారు 150 మంది మృతి చెందారు. దీంతో స్పందించిన నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1959 డిసెంబర్ 16న శంకుస్థాపన చేశారు. వంతెన డిజైన్, నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలను ముంబైకి చెందిన పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు అప్పగించారు. ఆపై అనేక అవాంతరాల నడుమ వంతెన నిర్మాణం సాగుతూ ఆరేళ్లకు పూర్తవగా.. 1965 జూలై 13న అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభించారు.

**అప్పట్లో రూ.70 లక్షలతో నిర్మాణం**

భద్రాచలం వద్ద గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి రూ.70 లక్షలు వెచ్చించారు. దీన్ని 3,934 అడుగుల పొడవు, 37 పిల్లర్లు, ఒక్కొక్క పిల్లర్ మధ్య 106.6 అడుగుల దూరంతో.. ముంబైకి చెందిన పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యాన నిర్మించారు. ఈ వంతెనపై ఇన్నాళ్లూ లక్షలాది వాహనాల రాకపోకలు సాగినా పటిష్టంగానే ఉండడం విశేషం. ఈ వంతెనకు ఇంకా సామర్థ్యం ఉన్నా.. జాతీయ రహదారి కావడంతో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా పక్కనే మరో వంతెన నిర్మించారు. కొత్త వంతెన నిర్మాణానికి 2015లో శ్రీకారం చుట్టగా 2024లో శ్రీరామనవమి వేడుకల వేళ అందుబాటులోకి తీసుకొచ్చారు. కొత్త వంతెన నిర్మాణానికి రూ.100 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేయగా.. ముంబైకే చెందిన రాజ్‌దీప్ సంస్థ పనులను దక్కించుకుని 2024 నాటికి పూర్తిచేసింది.

**నాలుగు రాష్ట్రాల ప్రజలకు సదుపాయం**

భద్రాచలంలో గోదావరిపై 1965లో అందుబాటులోకి వచ్చిన వంతెన ద్వారా నాలుగు రాష్ట్రాల ప్రజలకు రవాణా సదుపాయం ఏర్పడింది. ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు వచ్చివెళ్లే వారికి ఇది వారధిగా నిలుస్తోంది. అప్పుడప్పుడు చిన్న చిన్న మరమ్మతులు తప్ప ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. కాగా, 1986లో మొదటిసారి గోదావరికి 75.6 అడుగుల వరద వచ్చినప్పుడు.. ఉన్నతాధికారులు వంతెనపై రాకపోకలను నిషేధించారు. మళ్లీ 2022లో కూడా అంటే దాదాపు 36 ఏళ్ల తర్వాత భారీగా వరద రావడంతో రాకపోకలను కొన్నాళ్లు నిలిపివేశారు.

**ఎన్నో వరదలకు ప్రత్యక్ష సాక్షి**

భద్రాచలం వద్ద గోదావరి వరద ఆరున్నర దశాబ్దాల్లో పలుమార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటింది. ఎప్పుడూ జూలైలోనే గోదావరి నది 11 సార్లు తొలి ప్రమాద హెచ్చరికను దాటడమే కాకుండా.. నాలుగుసార్లు మూడో ప్రమాద హెచ్చరికను (53 అడుగులు) సైతం దాటడం గమనార్హం. 1972 జూలై 6న 44.3 అడుగులుగా గోదావరి నీటిమట్టం నమోదైంది. 1976 జూలై 22న 63.9 అడుగులు, 1986లో 75.6 అడుగులు, 1988 జూలై 29న 54.3, 2002 జూలై 27న 45.8, 2008 జూలై 6న 47.3, 2013 జూలై 19న 57, 2013 జూలై 24న 56.7, 2016 జూలై 12న 52.4 అడుగుల నీటిమట్టం నమోదైంది. ఇక 2022లో జూలై 16న 71.3 అడుగులుగా నీటిమట్టం నమోదు కాగా, 2023లో జూలై 29న 56.1, 2024లో జూలై 27న 53.9 అడుగులుగా నమోదైంది. వరదలే కాక గోదావరి ఎండిపోయి ఇసుక తిన్నెలు తేలడానికి కూడా ఈ వంతెన సాక్షిగా నిలిచింది.

# ఒక ఆడియో.. పలు ప్రశ్నలు



వారాల తరబడి వేచి ఉన్నాక, ప్రాథమిక దర్యాప్తు జరిగాక నివేదిక వెలువడితే ఆ విమానప్రమాద రహస్యాలు బయటికొస్తాయని అందరూ ఆశించారు. అయితే జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తాలూకు నివేదిక అందుకు భిన్నంగా మరిన్ని చిక్కుముడులు వేసేలా వెలువడటం అందర్నీ విస్మయానికి గురిచేస్తోంది. విమానం ట్యాక్సీ స్థలం నుంచి మొదలై రన్‌వేపై పరుగెత్తి ఆకాశంలోకి ఎగిరేదాకా పైలట్ల సంభాషణలు రికార్డయితే కేవలం ఒకటి, రెండు వాక్యాలు మాత్రమే పొడిపొడిగా దర్యాప్తులో ప్రస్తావించడం కొత్త అనుమానాలను రేకెత్తిస్తోంది. ఆ వాక్యాలు కూడా పైలట్ల సత్ప్రవర్తనను ప్రశ్నించేలా, వారి అంకితభావంపై అనుమానాలు రేకెత్తించేలా ఉన్నాయి. ఫ్యూయల్ స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్‌ను మరో పైలట్ అడగటం చూస్తుంటే మొదటి పైలట్ ఉద్దేశపూర్వకంగానే స్విచాఫ్ చేశాడనే అనుమానం రేకెత్తుతోంది. అయితే తాను స్విచాఫ్ చేయలేదని అతని కరాఖండీగా చెప్పడం, వెనువెంటనే ఇద్దరూ స్విచ్ ఆన్‌కు ప్రయత్నించడం చూస్తుంటే ఆ స్విచ్‌లలోనే ఏవైనా మెకానిక్, ఎలక్ట్రిక్ లోపాలు ఉండొచ్చనే అనుమానాలూ బలపడుతున్నాయి. అయితే స్విచింగ్ వ్యవస్థలో లోపాలు ఉన్నాయో లేదో ప్రాథమిక నివేదికలో పేర్కొనకపోవడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. అయితే స్విచాఫ్ చేయడాన్ని గమనించి పైలట్ ఇంకొరిని ప్రశ్నించాడా ? అనేది తేలాల్సి ఉంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ ప్రతీకార చర్యల్లో భాగంగా సరిహద్దు సమీప రాష్ట్రాల గగనతలాలపై ఎగిరే విమానాల కోఆర్డినేట్స్‌ను మార్చి, కూల్చేసేందుకు పాక్ సైబర్ దాడులను యత్నిస్తోందన్న కథనాల నడుమ ఈ నివేదిక విడుదలైంది. అయితే ఫ్యూయల్ స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేశావని ప్రశ్నించిన పైలట్ పేరును నివేదికలో బహిర్గతం చేయకపోవడం వెనుక ఆంతర్యమేముందని పలువురు నిపుణులు ప్రశ్నిస్తున్నారు. పైలట్‌ల పూర్వచరిత్రపై కూపీలాగేందుకు, ఆ దిశగా దర్యాప్తు సజావుగా సాగాలని ఉద్దేశంతోనే వాళ్ల ఐడెంటిటీనీ ప్రభుత్వం బయటపెట్టలేదనే వాదనను అంతర్జాతీయ మీడియా తెరమీదకు తెచ్చింది. అయితే పైలట్లను ఈ నివేదిక ఎక్కడా తప్పుబట్టకపోవడం విశేషం.

అలా అని ఇది పూర్తిగా మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్య కారణంగా జరిగిందనీ పేర్కొనలేదు. ప్రభుత్వం ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ అయ్యాయని మాత్రమే ప్రస్తావించి అక్కడితో ముగించింది. కానీ ప్రజల్లో మాత్రం కొత్త ప్రశ్నల పరంపరకు పరోక్షంగా నాంది పలికింది. స్విచ్‌లను పొరపాటున ఆఫ్ చేశారా? లేదంటే స్విచింగ్ లోపాలా అనేది నివేదిక స్పష్టంగా పేర్కొనలేదు. దీంతో అసలు కారణం ఏమిటనే మిస్టరీ అలాగే మిగిలిపోయింది.

**మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్యలే కారణమా?**

విమానం సెకన్ల వ్యవధిలో నేలరాలడానికి మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్యలే కారణమై ఉంటాయని పలువురు అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక్కడే పైలట్ ఈ రెండు ఫ్యూయల్ స్విచ్‌లను ఒకేసారి ఆఫ్ చేయడం అసాధ్యమని కెనడాకు చెందిన విమాన ప్రమాదాల దర్యాప్తు అధికారి ఒకరు వెల్లడించారు. "ఫ్యూయల్ స్విచ్‌లను పొరపాటున ఆన్, ఆఫ్ చేయడం అంత సులభంకాదు. వీటికి లీవర్%–%లాక్‌లు ఉంటాయి. స్విచ్‌ను ఆన్ లేదా ఆఫ్ చేయాలంటే మొదటగా అక్కడున్న లీవర్‌ను పైకి లాగాల్సి ఉంటుంది. 1950వ దశకం నుంచే ఈ భద్రతా ఫీచర్ ఉంది. ఇవికాకుండా ప్రొటెక్టివ్ గార్డ్ బ్రాకెట్స్ అనేవి కూడా ఉంటాయి. పొరపాటున స్విచ్‌లు ఆన్/ఆఫ్ కాకుండా వాటిని ఈ బ్రాకెట్లు నిరోధిస్తాయి. ఈ లెక్కన ఒక్క చేతితో రెండు స్విచ్‌ల లీవర్‌లను ఒకేసారి పైకిలాగడం అసాధ్యం. పొరపాటున లాగారని భావించినా ఒకేసారి రెండింటినీ ఎవరూ లాగరు. ఈ లెక్కన వాటి పొజిషన్‌ను మార్చకపోయినా మెకానికల్, ఎలక్ట్రికల్ సమస్యల కారణంగా వాటి పొజిషన్ మారి ఉంటుంది"అని ఆ నిపుణుడు వివరించారు.

**737 మోడల్‌లో లాకింగ్ ఫీచర్‌లో సమస్యలు!**

బోయింగ్ 737 రకం విమానాల్లో అమర్చిన ఫ్యూయల్ స్విచ్‌లకు లాకింగ్ వ్యవస్థ సరిగా అనుసంధానం కాలేదన్న అంశం తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సంస్థ స్పెషల్ ఎయిర్‌వర్తీ ఇన్ఫర్మేషన్ బులెటిన్‌ను 2018 డిసెంబర్‌లో విడుదలచేసింది. అందులో బోయింగ్ 737లోని ఫ్యూయల్ స్విచ్‌లతో లాకింగ్ ఫీచర్ సరిగా అనుసంధానం కావట్లేదని, అత్యవసర సమయాల్లో పనిచేయకపోవచ్చని, ఎప్పటికప్పుడు చెక్‌చేసుకుంటే మంచిదని సంస్థ తన అడ్వైజరీలో పేర్కొంది. అయితే ఈ సిఫార్సును ఏ విమానసంస్థ అయినా పట్టించుకుందో లేదో ఎవరికీ తెలీదు. అయితే ఇదే స్విచ్ డిజైన్‌ను బోయింగ్ 787%–%8 రకం విమానాల్లోనూ ఉపయోగించారు. అహ్మదాబాద్‌లో కూలిన వీటీ%–%ఏఎన్‌బీ విమానం ఈ రకానికి చెందినదే. అందుకే మీ వద్ద ఉన్న ఈ రకం విమానాలను స్వీయ తనిఖీ చేసుకుంటే బాగుంటుందని సిఫార్సుచేసింది. అయితే తనిఖీలకు ఎయిర్‌ఇండియా ఒప్పుకోలేదని తెలుస్తోంది.

**మొత్తం ఆడియో ఎందుకు బయటపెట్టలేదు?**

నువ్వెందుకు స్విచ్ ఆఫ్ చేశావని ఒక పైలెట్‌ను మరో పైలట్ అడగడం, నేను ఆఫ్‌చేయలేదని అతను బదులివ్వడం తప్పితే మరే ఇతర ఆడియో వివరాలు బహిర్గతం చేయకపోవడం సైతం అనుమానాలకు తావిస్తోందని నిపుణులు వ్యాఖ్యానించారు. "విమానం ట్యాక్సీ స్థలం నుంచి మొదలై రన్‌వే అటు కొనకు చేరుకుని రన్‌వేపై ప్రయాణించి, గాల్లోకి లేచి, కూలిపోయే చిట్టచివరి సెకన్ దాకా ఇద్దరు పైలట్ల మధ్య జరిగిన సంభాషణ మొత్తం రికార్డ్ అయింది. అలాంటప్పుడు మొత్తం ఆడియోను విడుదలచేస్తే నిపుణులు విశ్లేషించి ప్రమాదంపై ఓ అంచనాకు రాగలరు. వాళ్ల పరస్పర మాటలు, వాగ్వాదం లాంటివి వినగల్గితే స్విచ్‌లు ఆఫ్ కావడం అనేది మానవతప్పిదమా? ఉద్దేశపూర్వకమా? లేదంటే అవి పాడైపోవడంతో పనిచేయడం మానేశాయా? అనేవి స్పష్టంగా తెలుస్తాయి"అని అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ పీటర్ గోయెల్జ్ చెప్పారు.

**ఏమిటీ ఇంధన స్విచ్‌లు**

విమానంలో ఇంజన్లకు సరఫరా చేసే ఇంధనాన్ని కాక్‌పిట్‌లోని 'ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్'లతోనే నియంత్రిస్తుంటారు. టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో ఇవే అత్యంత కీలకం. ఇంజన్ విఫలమైతే మాన్యువల్‌గా రీస్టార్ట్, లేదా షట్‌డౌన్ చేయడానికి వీటిని ఉపయోగిస్తారు. టేకాఫ్ సయయంలో స్విచ్‌లను అచేతనావస్థలో (ఆఫ్ చేసి) ఉంచడం అత్యంత అసాధారణమని నిపుణులు చెబుతున్నారు. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి ఇదే కారణం కావొచ్చని అంచనా వేస్తున్నారు. నివేదికపై పైలట్ల సంఘం తీవ్ర అభ్యంతరం నిష్పాక్షికంగా సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్

ముంబై: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు జరిగిన తీరు, నివేదికలో ప్రస్తావించిన కొన్ని అంశాలు పైలెట్లదే తప్పు అనే అర్థం గోచరించేలా ఉన్నాయని భారతీయ ఎయిర్‌లైన్ పైలెట్ల సంఘం(ఏఎల్‌పీఏ) వ్యాఖ్యానించింది. నివేదికపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. నిష్పాక్షికంగా సమగ్ర దర్యాప్తు కొనసాగించాలని ఏఎల్‌పీఏ అధ్యక్షుడు కెప్టెన్ శ్యామ్ థామస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. "పైలెట్లదే తప్పు అని తేల్చేలా దర్యాప్తు జరుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ప్రాథమిక దశలోనే ఇలాంటి నిర్ణయానికి రావడం విచారకరం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పైగా దర్యాప్తులో ఇంత గోప్యత ఎందుకు? ఇంత కీలకమైన కేసు దర్యాప్తు బృందంలో పైలట్ల రంగం నుంచి నిపుణులకు చోటివ్వకపోవడం శోచనీయం. కనీసం పరిశీలకులుగా అయినా పైలట్ల సంఘ ప్రతినిధులకు అవకాశం కల్పించాలి. అప్పుడే దర్యాప్తులో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటాయి. ఫ్యూయల్ స్విచ్ గేట్స్ వంటి కీలక మెకానికల్, ఎలక్ట్రిక్ ఉపకరణాల వ్యవస్థలో లోపాలు ఉండొచ్చని ఆరోపణలున్నాయి. అవి సరిగా ఉన్నదీ లేనిదీ విమానం బయల్దేరే ముందే తనిఖీలు చేశారా? ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌ల పొజిషన్లు మారడం సైతం ప్రమాదానికి కారణం కావచ్చని అమెరికాలోని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. భారత్‌లో దర్యాప్తు జరుగుతుండగా, ప్రాథమిక దర్యాప్తు నివేదిక అధికారికంగా విడుదల కాకముందే అందులోని అంశాలు ఎలా లీకయ్యాయి?" అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.

**ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్‌లో సమస్య ఉందా?**

"విమానంలో ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ అనేది కీలకం. ఈ ప్రమాదం విషయంలో ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ పాత్ర ఏమిటి అనేది ఎక్కడా పేర్కనలేదు. పైలట్ ప్రమేయం లేకుండా ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్‌లో సమస్య కారణంగా ఫ్యూయల్ స్విచ్ పొజిషన్ మారిందా లేదా అనేది తెలియల్సి ఉంది. ఒకవేళ అదే జరిగితే ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ స్తంభించిపోవడం అనే అంశంపై తీవ్రంగా దృష్టిసారించాల్సిందే"అని భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో మాజీ దర్యాప్తు నిపుణుడు కెప్టెన్ కిశోర్ చింతా అన్నారు. "ఇంజిన్లు ఆగిపోవడంతో వెంటనే మొదటి ఇంజిన్‌ను స్టార్ట్ చేసేందుకు పైలట్లు ప్రయత్నించారు.

అది నెమ్మదిగా శక్తిని అందుకుంటోంది. రెండో ఇంజిన్‌నూ స్టార్ట్‌చేశారు. అది మరింత నెమ్మదిగా శక్తిని అందుకుంటోంది. పైలట్లు దురుద్దేశంతో ఇంజిన్లను ఆఫ్ చేస్తే మళ్లీ ఆన్ చేయాల్సిన అవసరం వాళ్లకు లేదు. కానీ వాళ్లు వెంటనే ఆన్ పొజిషన్‌కు మార్చారు. విమానాన్ని తిరిగి తమ ఆధీనంలోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఈ లెక్కన స్విచాఫ్‌లో వాళ్ల ప్రమేయం లేదని ఊహించుకోవచ్చు"అని మరో నిపుణుడు వ్యాఖ్యానించారు. ఈ విమానంలో ఫ్యూయల్ స్విచ్‌లు గతంలో ఏమైనా పాడయ్యాయా? రిపేర్ చేశారా? కొత్తవి బిగించారా? అనే వివరాలు నివేదికలో లేకపోవడం సైతం ఫ్యూయల్ స్విచ్‌ల నాణ్యతపై అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

# అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు



**ఢిల్లీ:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగెంట్ బ్యూరో' ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ వ్యాఖ్యలు చేశారు. తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే. మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం. విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు. నివేదికపై మేము వారితో సమన్వయం చేసుకుంటున్నాం. తుది నివేదికలు త్వరలో వస్తాయని మేము ఆశిస్తున్నా. అనంతరం, ఒక నిర్ణయానికి వచ్చే వీలు ఉంటుంది. పైలట్లు, సిబ్బంది పరంగా ప్రపంచంలో మనకు అత్యంత అద్భుతమైన శ్రామిక శక్తి ఉంది. ఇది నేను నిజంగా నమ్ముతున్నాను. పైలట్లు, సిబ్బందే విమానయాన పరిశ్రమకు వెన్నెముక' అని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంపై ఏఏఐబీ మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నివేదికలో.. ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు రిపోర్టులో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్లు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయెల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి. టేకాఫ్ అయిన 32 సెకన్లలోనే క్రాష్‌ల్యాండ్ అయినట్టు తెలిపింది. ఈ మేరకు కాక్‌పిట? వాయిస్‌లో పైలట్ సంభాషణ రికార్డు అయినట్టు చెప్పుకొచ్చింది. ఇదే సమయంలో ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. అలాగే, ప్రమాదానికి ముందు విమానాన్ని ఎలాంటి పక్షి సైతం ఢీకొట్టలేదని వెల్లడించింది.

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ దొందూ దొందే

తిరువనంతపురం



కేరళలో సీపీఎం నేతృత్వంలోని అధికార ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ కూటములు రెండూ అవినీతిని పెంచి పోషించాయని, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూ కేరళను 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ఐ) వంటి జాతి వ్యతిరేక శక్తులకు నెలవుగా మార్చాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని ఎన్‌డీయే మాత్రమే కేరళ ప్రగతికి బాటలు వేయగలదని చెప్పారు. శనివారం తిరువనంతపురంలో భాజపా రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి, కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడారు. దక్షిణాదిని బలోపేతం చేయకుండా వికసిత భారతాన్ని సాధించడం సాధ్యం కాదని, దానిలో కేరళ అభివృద్ధి ముఖ్యమైనదని అన్నారు. ముఖ్యమంత్రిని కలిగి ఉండటానికే కాకుండా వికసిత కేరళానికి కేంద్రంగా భాజపా రాష్ట్ర కార్యాలయం ఉండేలా చూడటం ముఖ్యమని చెప్పారు. కేంద్రం 2022లోనే పీఎఫ్ఐని, దాని అనుబంధ సంస్థల్ని నిషేధించినా కేరళ అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీపీఎంకు దానీ కార్యకర్తల అభివృద్ధే తప్ప రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం కాదన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉన్న అస్సాం, త్రిపుర వంటి రాష్ట్రాల్లో కూడా భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, తమిళనాడులో కూడా అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

## ఈ నెల 15న శుభాంశు శుక్లా రాక



న్యూఢిల్లీ

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో సహచరులతో కలిసి పరిశోధనల్లో నిమగ్నమైన భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా పునరాగమనానికి సమయం ఆసన్నమైంది. ఆయన ఈ నెల 14న ఐఎస్ఎస్ నుంచి బయలుదేరి, 15వ తేదీన భూమిపైకి చేరుకోబోతున్నారు. శుభాంశు శుక్లాతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్, స్లావోజ్ ఉజ్‌నాన్‌స్కీ–విస్నివ్‌స్కీ, టిబోర్ కపు భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 4.35 గంటలకు ఐఎస్ఎస్ నుంచి వేరుపడతారని(అన్‌డాకింగ్), అనంతరం క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో భూమి దిశగా ప్రయాణం సాగిస్తారని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'ఒక ప్రకటనలో వెల్లడించింది. మంగళవారం సాయంత్రం 3 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరంలో భూమిపై అడుగు పెడతారని తెలియజేసింది. శుభాంశు శుక్లాతోపాటు ఇతర వ్యోమగాములు భూమికిపైకి తిరిగివచ్చిన తర్వాత వారం రోజులపాటు క్వారంటైన్‌లో ఉంటారు. సైంటిస్టులు వారికి భిన్నరకాల పరీక్షలు నిర్వహిస్తారు. భూవాతావరణానికి పూర్తిస్థాయిలో అలవాటు పడిన తర్వాత వ్యోమగాములు బాహ్య ప్రపంచంలోకి వస్తారు. స్పేస్ఎక్స్ యాగ్జియం%–%4 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు గత నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సంగతి తెలిసిందే.

## ఉపాధి కల్పనపై ప్రభుత్వ దృష్టి

దిల్లీ

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి కల్పనపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. గత 11 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. శనివారం నిర్వహించిన రోజ్‌గార్ మేలాలో అధికారులు 51 వేల నియామక పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. "సంక్షేమ పథకాల ద్వారా మా ప్రభుత్వం పేదలకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించింది. 10 కోట్లకు పైగా కొత్త ఎల్‌పీజీ కనెక్షన్లు అందించింది. రూఫ్‌టాప్ సోలార్ వంటి కార్యక్రమాలతో లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించింది. 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. భారతదేశానికి తయారీ రంగం అతిపెద్ద బలం. గత 11 ఏళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 5 రెట్లు పెరిగింది. మొబైల్ తయారీ యూనిట్లు దాదాపు 300కు చేరుకున్నాయి" అని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగ ఉత్పత్తులపై అనేక మంది గర్వంగా చర్చించుకుంటున్నారని అన్నారు. ఇటీవల తన 5 దేశాల పర్యటన గురించి మోదీ ప్రస్తావిస్తూ.. భారతదేశ ప్రజాస్వామ్య బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందన్నారు.

## 15న ఇండియాకు టెస్లా


**ముంబై :** మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంఛ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్&ఢ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ.8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

## సంపాదకీయం

# మూడు పార్టీల నోట అదే పాట

తెలంగాణ రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం మూడేళ్ల ముందు నుండే మూడు ప్రధాన రాజకీయ శక్తులు– కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ం ఒకే రాగాన్ని ఆలపిస్తున్నాయి: “100 సీట్లు మావే!”. అసలు 119 స్థానాలున్న రాష్ట్రంలో ముగ్గురూ మెజారిటీ సాధిస్తామంటూ ధీమాగా ప్రకటించడమంటే ప్రజలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమా? లేక వాస్తవ రాజకీయ శక్తిని చూపించే వ్యూహమా? ఇప్పుడు ప్రధాన ప్రశ్న అదే. అయితే ఇది ఇక 119 సీట్లే గల రాష్ట్రం కాదు. ఓటర్ల సంఖ్య పెరగడం, నియోజక వర్గాల మధ్య జనాభా అసమతుల్యత, రాజ్యాంగం లోని 2002 మూడవ షెడ్యూల్ (84వ సవరణ) ప్రకారం (2002లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా, 2001 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2026 వరకు స్తంభింప జేయ బడింది) 2026 తరువాత జనాభా లెక్కల ఆధారంగా తిరిగి నియోజక వర్గాల పునర్విభజన జరగవచ్చున్న అంచనాల నేపథ్యంలో తెలంగాణలో 153 నియోజకవర్గాలు ఉండే అవకాశంపైనే చర్చ మొదలైంది. కొన్ని అధికార పార్టీ నేతల ప్రకటనల ప్రకారం ఈ దిశగా కేంద్రం కూడా ఆలోచిస్తోందన్న సంకేతాలున్నాయి. 34 కొత్త నియోజకవర్గాలు వస్తే, సీట్ల సంఖ్యను దాటి అధిక మెజారిటీ సాధించడం రాజకీయ శక్తులకు మరింత ప్రాధాన్యం పొందిన లక్ష్యంగా మారుతుంది. ఈ నేపథ్యంలో “100 సీట్లు మావే” అన్న మాట ఒకప్పుడు ఊహా గానంగా కనిపించినా ం ఇప్పుడు అనేక పార్టీలు తమ రాజకీయ వ్యూహాల ఆధారంగా వాస్తవంగా తలపోస్తున్న అంచనాలుగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటి ప్రభుత్వం. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చెదరగొట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, యవతను ఆకర్షించే శైలితో పాలన సాగిస్తోంది. బడ్జెట్ పరిమితులు, కేంద్ర మద్దతు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, హామీల అమలు విషయంలో మొదటి ఏడాదిలోనే స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. పాఠశాలల పునర్నిర్మాణం (మనా ఊరు–మన బడి), విద్యుత్ సరఫరా, రైతు రుణమాఫీ, రైతు బందు మొదలైన వాటి అమలు ప్రారంభ దశలో ఉంది. అయితే గ్రామీణ స్థాయిలో పరిపాలన యంత్రాంగం సజావుగా నడవక పోవడం, రాజకీయ పదవుల నియామకాల్లో అసమతుల్యత ం వీటిపై అసంతృప్తి కూడా ఉంది. అన్నింటినీ మించి వివిధ జిల్లాలలో నేతల మధ్య ఆధిపత్య పోరు, అంతర్గత అసమ్మతులు, అసంతృప్తులు రాష్ట్ర నాయకత్వానికి మింగుడు పడని అంశాలుగా మారాయి.అయినప్పటికీ, కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణ రాజకీయంగా మరింత గట్టి పడాలంటే ం అభివృద్ధి, సంక్షేమం, నియామకాల విషయంలో నిర్దిష్టత, పారదర్శకత ఉండాలి. అలాంటి ఫలితాలు కనబడితే ం రాబోయే 153 సీట్లపై 100కు పైగా గెలుపు” అనే ధైర్యానికి వచ్చే ఆశావాదం ఉంది. మరోవైపు, ఓటమిని ఎదుర్కొని మళ్లీ దూకుడు పంథా లోకి దిగిన బీఆర్ఎస్ పార్టీకి ఇది ఓగొప్ప ఆత్మ పరిశీలనా దశ. రాష్ట్రం ఆవిర్భవానికి కారక శక్తిగా గుర్తింపు పొందిన ఈ పార్టీ, 2014, 2018లో ఘన విజయాల తరువాత 2023లో అధికారాన్ని కోల్పోయింది. ఎన్నికల సమయంలో “మళ్లీ మేమే” అని చెప్పిన పార్టీ అధినేతకు ఈ ఫలితాలు తీవ్రమైన వ్యక్తిగత, రాజకీయ ఎదురుదెబ్బ. అధినేత తనయ జైలు పాలు కావడం, కేసీఆర్, కెటిఆర్, హరీశ్ రావులపై విచారణల పర్వాలు భారసాను నిత్యం కలవర పెడుతున్న అంశాలు. వీటికి ప్రతిస్పందనగా పార్టీలో నేతల మధ్య స్థాయిని మళ్లీ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా ం గ్రామీణ స్థాయిలో ప్రజల్లో విస్తరించిన అసంతృప్తిని పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యంగా మారింది. పునర్నిర్మాణంలో కేటీఆర్, హరీష్ రావు వంటి యువ నాయకత్వం పార్టీని నూతన దిశగా నడిపించాలనే శ్రమిస్తోంది. ఇది పూర్తిగా కార్యాచరణగా మారితే ం బీఆర్ఎస్ మరోసారి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది. పైగా, పునర్విభజన వల్ల కొత్త నియోజకవర్గాల రాకతో గ్రామీణ ప్రాబల్యాన్ని మళ్ళీ సంపాదించేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఉంటుంది. అయితే ప్రజల్లో మళ్లీ విశ్వాసం పొందాలంటే, గత పాలన వైఫల్యాలపై స్పష్టమైన సమీక్ష, మార్పు ఉండాలి. లేకపోతే, “100 సీట్లు మాదే” అన్న నినాదం క్యాడర్ స్థాయిలో వినిపించినా, ఓటర్లను మోసగించ దగిన వాస్తవం కాదు. ఇక బీజేపీ విషయానికొస్తే, రాష్ట్రంలో ఇప్పటికీ ప్రాథమిక స్థాయిలో స్థిరమైన సామాజిక బలముండక పోవడం, నాయకత్వ నిర్దిష్టత లేకపోవడం సమస్యలు కావచ్చు. అయినా పార్టీ భావోద్వేగంతో నడుస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న స్థాయి, మోదీ నేతృత్వానికి ఉన్న ప్రజాదరణ, హిందుత్వ గణనీయత వంటి అంశాలతో రాష్ట్రంలో ప్రజా మద్దతు పొందే ప్రయత్నం కొనసాగుతోంది. మున్సిపల్, లోకసభ ఎన్నికలు, రాష్ట్ర శాసనసభ సాధారణ, ఉప ఎన్నికలు వంటి వాటిలో అనుకోని విజయాలతో పార్టీ ఆశావాదం పెరిగింది. బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, ధర్మపురి అరవింద్ వంటి నేతల, రాష్ట్ర నూతన అధ్యక్షుని మధ్య సమన్వయ లోపం, సంఘటిత, సుస్థిర కమాండ్ లేకపోవడం, పల్లె ఓటర్ల వద్ద పార్టీకి స్పష్టమైన హామీలు లేని పరిస్థితి ం బీజేపీకి ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. కానీ, కేంద్ర పునర్విభజన దిశగా అడుగులు వేస్తే ం బీజేపీకి 34 కొత్త నియోజకవర్గాల్లో “కమల కదలిక” సృష్టించే అవకాశాన్ని చూపించవచ్చు. అదే సమయంలో ప్రాంతీయ సమస్యలకు పునాదులపై గళమెత్త గలిగితే ం కొత్త ఓటింగ్ బేస్‌ను సృష్టించేందుకు శ్రమించవచ్చు.ఇవన్నీ చూస్తే, మూడు ప్రధాన పార్టీలు ఒక్కొక్కటీ 100 సీట్లు అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజలు మాత్రం విభిన్నంగా ఆలోచిస్తున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చని అనుభవం, ప్రాధాన్యత లేని అభ్యర్థుల ఎంపిక, నియోజకవర్గాల్లో ప్రజలకు కనిపించని నాయకత్వం వంటి అంశాలు గతంలో ఓటర్లను తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇప్పుడు వారికి మాటలు కాదు, పని చేస్తేనే నమ్మకం. నియోజకవర్గ విభజన వల్ల వచ్చే మార్పులు, ప్రజాభిప్రాయ దిశలు ం అన్నింటికీ మించి ప్రజలకు అనుభవం ముఖ్యం. కొత్త సీట్లు రావడం ఒక రాజకీయ అవకాశమైతే ం ప్రజలకు ఇది ఓ కొత్త ఆశ. పాలన ఎలా ఉంటుందో, స్థానిక సమస్యల పరిష్కారం ఎటు పోతుందో అన్న అంచనాల ఆధారంగా ఓటింగ్ తీరును తీర్చిదిద్దే అవకాశం ఎక్కువ. అందుచేత, “100 సీట్లు మావే” అన్న నినాదం రాజకీయ నాయకులకు ధైర్యాన్ని నింపే మాట అయి ఉండొచ్చు. కానీ ప్రజలకు మాత్రం ఇది ఒకే మాట కాదు. వారికీ అవసరమైనది: ఆచరణలో మార్పు, పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో గమ్యం, నాయకత్వంలో నమ్మకం. 153 సీట్ల వేదికపైకి మారిన తెలంగాణ ఎన్నికల రాజకీయ యుద్ధంలో గెలుపు కేవలం నినాదాల ద్వారానే కాదు ం ప్రగతిశీల ప్రజానీకానికి తగిన నాయకత్వాన్ని ప్రతిబింబించగల విశ్వసనీయత ద్వారానే సాధ్యమవుతుంది.

# మౌన శిలలు... మానవ నాగరికతకు మూలస్తంభాలు



ఈ భూమి చరిత్రను అక్షరాలుగా వాచకంగా మోస్తూ, మౌనంగా పలికించే జీవన శిలలే రాళ్లు. ప్రకృతి వైవిధ్యానికి ఆధారంగా నిలిచే ఈ ఘన పదార్థాలు, భూమి ఆకృతిలో మౌలిక పాత్ర పోషించడమే కాక, మానవ నాగరికత నిర్మాణానికి మూల స్తంభాలుగా నిలిచాయి. ప్రతి సంవత్సరం జూలై 13న అంతర్జాతీయ రాక్ దినోత్సవంగా నిర్వహించబడే ఈ సందర్భంగా, శిలల ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. రాళ్లు అనేవి కొన్ని లక్షల నుండి కోట్ల సంవత్సరాల భూగర్భ ప్రక్రియల ఫలితంగా ఏర్పడిన సహజ ఘన పదార్థాలు. ఇవి భూమి లోపల నుండి వెలువడిన లావా చల్ల బడడం, వాతావరణం కారణంగా వేరు చేయబడిన అవశేషాల సమాహారం, లేదా అధిక ఉష్ణోగ్రత, పీడనాల వల్ల తాలూకు రూపాంతరాలే. భౌగోళికంగా రాళ్లను మూడుగా విభజిస్తారు ం ఆగ్నేయ శిలలు, అవక్షేప శిలలు, రూపాంతర శిలలు. ఈ శిలలు మనకు భూమి చరిత్రను పఠించ గలిగే ఆధారాలను అందిస్తాయి. శిలాజాల్లో దాగి ఉన్న పురాతన జీవరాశుల అవశేషాలు, శిలా చిత్రాలు, రాతి లిపులు మానవ పరిణామ క్రమానికి దృశ్య రూపంగా మారాయి. ఈ కారణంగా శిలాజ శాస్త్రం, భూగోళ శాస్త్రం, ఖనిజ శాస్త్రం వంటి అనేక శాస్త్రీయ శాఖల అభివృద్ధికి శిలలు ప్రాథమికంగా ఉపయోగ పడుతున్నాయి. నిర్మాణ రంగంలో శిలల ప్రాధాన్యత అత్యంత ప్రాచీనమైంది. హరప్పా, మోహెంజొదారో నుండి ఖజురాహో, ఎలోరా, మహాబలిపురం వరకు ం భారత దేశపు నిర్మాణ వారసత్వానికి శిలలే పునాది. ఆధునిక యుగంలోనూ గ్రానైట్, మార్బుల్, బసాల్ట్ వంటి శిలలు ఇళ్ల నిర్మాణం, వంతెనలు, రహదారులు, మెట్రో నిర్మాణాల్లో విస్తృతంగా వినియోగించ బడుతున్నాయి. ఒక అంచనా ప్రకారం, ప్రపంచ నిర్మాణ రంగంలో దాదాపు 60 శాతం వరకు ప్రకృతి శిలలు ఉపయోగించ బడుతున్నాయి. ఆర్థిక పరంగా శిలలతో కూడిన ఖనిజ సంపద ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే గణాంకాల ప్రకారం, ప్రపంచ ఖనిజ మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు. భారత్‌లో 2023–24 ఆర్థిక సంవత్సరానికి గనుల పరిశ్రమ విలువ ?1.8 లక్షల కోట్లుగా నమోదైంది. బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు వంటి విలువైన ఖనిజాల ఎగుమతులు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాయం రూపంలో తీసుకు వస్తున్నాయి. పరిశ్రమలలో సిమెంట్, గాజు, సిరామిక్, స్టీల్ తయారీ వంటి రంగాల్లో శిలలు ముడి సరుకులుగా కీలకంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సున్నపురాయి వంటి శిలలు నేల ఆమ్లత్వాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని మెరుగు పరుస్తాయి. పర్యావరణ పరంగా, శిలల పొరలు నీటి వడపోతను నియంత్రిస్తూ భూగర్భ జల నిల్వలకు సహాయ పడతాయి. ఇది నీటి భద్రతకు కూడా మూలాధారంగా మారుతోంది. శిలలు కేవలం భౌతిక వనరులుగా మాత్రమే కాక, కళా వారసత్వానికి ప్రతీకగా కూడా నిలుస్తున్నాయి. భారతదేశ శిల్ప కళలో శిలలపై చెక్కిన దేవతా విగ్రహాలు, శిలా రూపాలు, ఆలయ నిర్మాణాలు ప్రపంచ కళా రంగానికి గర్వకారణంగా నిలిచాయి. యునెస్కో గుర్తించిన వారసత్వ క్షేత్రాలలో చాలా శిలా నిర్మాణాలే. రత్న శిల్పం, శిలాజ చిత్రలేఖనం వంటి కళారూపాలు భారత దేశానికే ప్రత్యేకమైనవి. ఒక్కో రత్నం ఒక తాత్విక భావనను, ఒక నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో శిలల వినియోగం అనియంత్రితంగా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 55 బిలియన్ మెట్రిక్ టన్నుల శిలలు తవ్వబడు తున్నాయి. ఇందులో అత్యధిక భాగం నిర్మాణ రంగం కోసం వినియోగించ బడుతోంది. ఈ విపరీత తవ్వకాలు భూమి వైవిధ్యాన్ని భంగపరిచే ప్రమాదం కలిగిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నియంత్రణలు లేవడం, అక్రమ మైనింగ్ పెరుగుతుండటం పర్యావరణాన్ని తీవ్రమైన ముప్పుకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ రాక్ దినోత్సవం మానవాళికి శిలా సంపదపై చైతన్యం కలిగించే సందేశంగా మారుతుంది. విద్యా సంస్థలు శిలాజాల ప్రదర్శనలు, వర్క్ షాప్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ వచ్చు. పాలకులు శిలా పరిరక్షణకు నిబంధనల రూపకల్పన చేయడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు మద్దతు ఇవ్వాలి. ప్రపంచంలోని ఐస్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రకృతి శిలా నిర్మాణాలను రక్షిత జియోపార్కులుగా అభివృద్ధి చేస్తూ వాటిని విద్య, పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నారు. భారత్ లోనూ ప్రస్తుతం రెండు గ్లోబల్ జియోపార్కుల ప్రాజెక్టులు యునెస్కో పర్యవేక్షణలో ప్రారంభ దశలో ఉన్నాయి. ఇవి భవిష్యత్తులో శిలా సంరక్షణకు ఆదర్శంగా మారే అవకాశం ఉంది. ఈ సమగ్ర దృష్టితో చూస్తే, శిలలు మన మౌలిక అస్తిత్వానికి మూలంగా ఉన్న శాశ్వత ఆధారాలే. అవి భూమి చరిత్రను తెలియజేసే మూగ వచనాలు, మన సంస్కృతికి ప్రతీకలు, మానవ అభివృద్ధికి మార్గదర్శకాలు. అంతర్జాతీయ రాక్ దినోత్సవం ఈ అర్థాలను గుండె నిండా గుర్తుచేసే సందర్భం. ఈ రోజును మనం ఒక పరివర్తనా దినంగా మార్చాలి – శిలలను కాపాడుదాం, అవగాహన పెంచుదాం, భవిష్యత్తును పరిరక్షిద్దాం. శిలలు... నిశ్శబ్దంగా మాట్లాడే భూమి జీవగాథలు. వాటిని అర్థం చేసుకుని, భవిష్యత్తు తరాలకు వినిపించేలా చేయడం మన బాధ్యత.

# కథా సాహిత్యానికి గుత్తి కథలు



తెలుగు సాహిత్య చరిత్రలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో సామాజిక స్పందనను కేంద్రంగా చేసుకొని రచనా ధోరణిని అలవరచుకున్న అరుదైన రచయితల్లో గుత్తి రామకృష్ణ ప్రముఖులు. ఆయన ఒక కథకుడి గానే కాకుండా, పాత్రికేయుడు, ఉద్యమ కారుడిగా ప్రజల జీవితాల్లో మమేకమైన వ్యక్తి. కమ్యూనిస్టు ఆలోచనలకు ఆకర్షితుడై, రాయలసీమ ప్రాంతంలోని అణగారిన వర్గాల సంక్షేమాన్ని రచనల ద్వారా నిగూఢంగా ప్రతిబింబించిన ఆయన్ను అభ్యుద య కథకుల కాంతివంతమైన ప్రదీప్తిగా పరిగణించవచ్చు. గుత్తి రామకృష్ణ 1915, జూలై 13న అనంతపురం పాత వూరు లో గుత్తి వెంకటప్ప, నారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసంపై విస్తృత సమాచారం లభించక పోయినా, ఆయన రచనలు, ఉద్యమాలలో పాల్గొనడం ద్వారా సమాజంపై ఆయనకు ఉన్న అవగాహన, బాధ్యత స్పష్టమవుతుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాల పట్ల ఆసక్తి, రాయలసీమలో పార్టీని స్థాపించడంలో పాల్గొనడం – ఇవన్నీ ఆయనలో ఉన్న సామాజిక స్పృహకు నిదర్శనం. ఆయన పాత్రికేయుడిగా చేసిన సేవలు, ఆ కాలంలో విలక్షణంగా నిలిచాయి. పత్రికా రచన ద్వారా ప్రజలలో చైతన్యం సృష్టించాలన్న తపన ఆయనకు ఉన్నది. ఆయన వ్రాసిన వ్యాసాలు సామాజిక అసమానతలపై ధీటుగా వ్యాఖ్యానించేవి. అన్యాయాలను విమర్శించడంలో, ప్రజల పక్షాన నిలవడంలో ఆయన నిబద్ధత స్పష్టంగా కనిపించేది. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ హయాంలోనే స్వతంత్ర భారత్, ఆకాశవాణి పత్రికలకు జిల్లా సమస్యల గురించి వ్యాసాలు, వార్తలు వ్రాస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేసేవాడు. ప్రజాశక్తి, విశాలాంధ్ర, దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, జనశక్తి, ఉజ్జ్వల, జనత మొదలైన పత్రికలకు తొలి విలేఖరిగా దాదాపు 70 సంవత్సరాలు పత్రికా విలేఖరిగా పనిచేశారు. భారత బంజార సంఘం ప్రోత్సాహంతో బంజారా పత్రికను అనంతపురం నుండి రెండేళ్లపాటు సంపాదకుడిగా ఉండి నడిపారు. జనప్రభ దినపత్రికకు కూడా సంపాదకుడిగా పనిచేశారు.స్వరాజ్య దీపిక, రాయలసీమ జాగృతి వంటి ముఖ్య తెలుగు పత్రికల్లో కూడా ఆయన రచనలు ప్రాచుర్యం పొందినవి. కథకుడిగా గుత్తి రామకృష్ణ చేసిన కృషి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపింది. ముఖ్యంగా రాయలసీమ గ్రామీణ జీవితం, ప్రజల కష్టనష్టాలు, వలసలు, ఆకలి తెగులు వంటి అంశాలు ఆయన కథల్లో ప్రధానంగా దృశ్యమాన మవుతాయి. ఆయన కథల్లో రాయలసీమ మాండలిక భాష, సామాజిక పరిస్థితుల చిత్తశుద్ధి ప్రతిబింబించేవి. హాస్యాన్ని ఆధారంగా చేసుకుని వ్యంగ్యాన్ని బలంగా ఉపయోగించి, తీవ్రమైన విషయాలపై పాఠకుల దృష్టిని సారించ గలిగారు. గుత్తి రామకృష్ణ తెలుగు సాహిత్యంలో, ముఖ్యంగా రాయలసీమలో, అభ్యుదయ భావజాల కథలకు దారితీసిన మార్గదర్శి రచయిత. ఆయన రాసిన కథలు, వ్యాసాలు అప్పటిదాకా కథలో కనిపించని శ్రమజీవుల జీవితాలను, సామాజిక అసమానతలను, వ్యవస్థ పట్ల తిరుగుబాటు ధోరణిని తీసుకు వచ్చాయి. ఇది ఆయన తరాన్ని దాటి, తరువాతి తరపు రచయితలపై స్థిరమైన ప్రభావాన్ని చూపింది. గుత్తి కథలు రాయలసీమను ఒక కథా సాహిత్య పీఠంగా తీర్చిదిద్దాయి. అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రచనా అభిరుచితో ఉన్న యువతలో సామాజిక చైతన్యం కలిగించాయి. ముఖ్యంగా గ్రామీణ జీవితం, శ్రమజీవుల సమస్యలు, కులవ్యవస్థపై విమర్శాత్మక దృష్టితో కథ రాయాల్సిన అవసరాన్ని గుత్తి కథలే నేర్పాయి. ఆయన రాసిన కథా సంపుటుల్లో “వలస బాట”, “సీతమ్మ వీధిలో”, “చీకటి రేఖ” ప్రత్యేక ప్రాధాన్యం గలవిగా నిలిచాయి. “వలస బాట”లో వలస కూలీల బాధలను మానవీయ కోణంలో ఆవిష్కరించారు. “సీతమ్మ వీధిలో” సామాజిక అసమానతలపై ధీటుగా వ్రాసిన కథలు పొందు పరిచారు. “చీకటి రేఖ” వంటి రచనల్లో రాజకీయ అవగాహన, శాసన సభల పై విమర్శాత్మక దృష్టి కనిపిస్తుంది. ఆయన కథల్లో మానవతా భావన, సామాజిక చైతన్యం, నైతిక విలువలపై నమ్మకం ప్రధానంగా ప్రతిఫలించాయి. అవి నాటకీయ సంభాషణలు కాని, అలంకారాలు కాని కాకుండా –% జీవితం పట్ల ఆయనకున్న అవగాహన, ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రతిబింబించేవిగా ఉన్నాయి. వ్యాసకర్తగా ఆయన్ని విశ్లేషించినప్పుడు, ఆయన రచనల్లో భాష సరళంగా ఉంటూ కూడా భావంలో తీవ్రత కలిగి ఉంటుంది. ఆయన వ్యాసాల శైలి విమర్శాత్మకంగా ఉండేను గానీ, వ్యక్తిగత దూషణలకు దూరంగా, సామాజిక న్యాయంపై నిలబడేలా సాగుతుంది. వ్యంగ్యం ఆయన రచనా శైలిలో ప్రధాన సాధనం. ఆనాటి పాలకవర్గాలపై ప్రశ్నలు విసురుతూ, ప్రజల పక్షాన నిలిచే ధైర్యాన్ని ఆయన రచనలు కలిగి ఉండేవి. గుత్తి కథలు సాహిత్యవేత్తలకే కాక, సామాజిక శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు విలువైన పాఠ్య సామగ్రిగా నిలుస్తాయి. శిల్ప పరంగా కాకపోయినా, వాటిలోని జీవం, వాస్తవికత, అభ్యుదయ దృక్పథం వాటిని మేటి కథలుగా నిలబెట్టాయి. కమ్యూనిస్టు భావజాలాన్ని కథా వస్తువుగా మలచిన తొలి తరం కథకుల్లో ఆయన ప్రాముఖ్యం ప్రత్యేకమైనది. 2009, మే 12వ తేదీన ఆయన మృతి చెందినా, ఆయన రచనలు కాలపరిమితిని దాటి సమకాలీనతను పొందినవిగా ఉన్నాయి. ఆయన సాహిత్యం, పాత్రికేయ సేవలు, ఉద్యమాల పట్ల చూపిన నిబద్ధత భావితరాలకు ప్రేరణగా నిలుస్తాయి. కథను ఉద్యమంగా మలిచిన రచయితగా గుత్తి రామకృష్ణ పేరు తెలుగు సాహిత్య చరిత్రలో పదిలంగా నిలిచి పోతుంది.

## తెలుగు సాహిత్యానికి ఇరివెంటి ఎనలేని సేవలు

చుట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటే ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది” అనే ధ్యేయంతో 1963లో విజయ దశమి అక్టోబరు 27 నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సంస్థ “సమయపాలన మా క్రమశిక్షణ” నినాదంతో, సాహిత్య సభలను ఒక ప్రత్యేక ఒరవడి, శైలిలో నిర్వహించడం, అత్యధికస్థాయిలో సాహిత్య ప్రసంగాలను/ఉపన్యాసాలను పుస్తకరూపంలో తీసుకురావడం ద్వారా, సాహిత్యాసక్తపరులకు పఠనయోగం కల్పించడంలో అర్థ శతాబ్దకాలంగా, స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న నేపథ్యంలో, అసామాన్య సేవలను అందించడం ప్రధాన ధ్యేయ లక్ష్యాలతో సంస్థ నిర్వహింప జేసుకోవడంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకున్న సాహితీ సాంస్కృతిక సంస్థ. ఈ సాహితీ సంస్థకు స్థాపకులుగా, అధ్యక్షులుగా పనిచేశారు ఇరివెంటి కృష్ణమూర్తి. తెలంగాణ ప్రాంతానికి చెందిన తొలితరం కథకులలో ఇరివెంటి కృష్ణమూర్తి (1930 – 1989) ఒకరు. ఆయన 1966–67 నుండి ఆమరణాంతం యువభారతి అధ్యక్షులు. ఆయన చుట్టూరా చేరిన సాహిత్యాభిమానులు ఎందరో ఆయనతో స్ఫూర్తి పొందారు. ఎంతటి సమస్యనైనా అందరి అభిప్రాయాలూ సావకాశంగా విని చిరునవ్వుతో పరిష్కరించి క్రియాశీలురను చేయడం ఆయన ప్రతిభ. ఆయన మహబూబ్నగర్ జిల్లాలో 1930 జూలై 12న జన్మించారు. ‘యువభారతి’ సాహిత్య సంస్థను తీర్చిదిద్ది 20 ఏళ్లపాటు నిర్వహించారు. ఈ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారు. చిన్ననాడే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకెళ్లారు. కారాగార శిక్ష అనుభవించారు.

# బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

## ఆలయాల నిర్వాహకులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచన






**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బోనాల పండుగ ఆలయాల ఏర్పాట్లకు రూ.27 లక్షల చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. ఈ పండుగను భక్తులు ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన బోనాల పండుగను పురస్కరించుకుని మైలార్దేవపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్ మరియు శాస్త్రి పురం డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు, బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఉదారంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ ఈవో రమాదేవి, సిద్దులాగుట్ట ఈవో రామ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్వాగతిస్తున్నాం

## -తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి



**నల్గొండ(సూర్య ప్రతినిధి)** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ నాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడవుల దిశ మొదలైందని మేం భావిస్తున్నాం. గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుంది. ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి కోరుతుంది.

### బీసీలను మరోసారి మోసం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఒబీసీ మోర్చా మండల నాయకుడు -గుండె మల్లేష్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12( ప్రభాత సూర్య ):** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు విద్యా,ఉద్యోగ రాజకీయాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చి, అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఓట్లకోసం ఆర్డినెన్స్ పేరుతో మరోసారి బీసీ సమాజాన్ని మోసం చేయాలని ప్రయత్నిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ చట్టబద్ధతతో తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆర్డినెన్స్ ల పేరుతో ఆగమాగం కావద్దని బీసీ సమాజాన్ని మరోసారి అటకెక్కించే ప్రయత్నం మానుకొని ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తిపలకాలని భారతీయ జనతా ఓబీసీ మోర్చా డిమాండ్ చేస్తుంది బీసీలకు 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు తో కాకుండా ఆర్డినెన్స్ లతో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఆలోచన మానుకోవాలని బారతీయ జనతా ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుంది ఆరు నెలలు కులగణన పేరుతో కాలయాపన చేసి ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకోవచ్చి ఎన్నికలు నిర్వహిస్తానని చెప్పడం సిగ్గుచేటు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేయాలని చూస్తే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బీసీలు బొందపెట్టడం చెప్పడం ఖాయమని బీజేపీ ఒబీసీ మోర్చా నాయకుడు మల్లేష్ యాదవ్ అన్నారు.

### జిల్లా మండల కమిటీల ఏర్పాటుకు విస్తృత స్థాయిలో కసరత్తు

కాంగ్రెస్ పార్టీలో పనిచేసే నాయకులకు గుర్తింపు

టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, జూలై 12 (ప్రభాత సూర్య) :** కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా పరిధిలోని జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ శనివారం పర్యటించారు. జిల్లా, మండల కమిటీల ఏర్పాటుకు అయిన స్థానిక నాయకులతో కలిసి విస్తృత కసరత్తు చేశారు. పార్టీ కోసం పనిచేసే నాయకులను కొందరి ఎంపిక చేసి అధిష్టానానికి పంపించారు. అధిష్టానం నిర్ణయం మేరకు త్వరలో నూతన కమిటీలను ప్రకటిస్తామని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నాయకులు అజ్మతుల్లా, ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా వి.శ్రీనునాయక్,అధ్యక్షుడిగా కె.రాజ్‌కుమార్



**తుర్కయంజాల్,జూలై12, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా వి.శ్రీనునాయక్,అధ్యక్షుడిగా కె.రాజ్‌కుమార్,ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్,కోశాధికారిగా స్వామి, చీఫ్ అడ్వయిజర్‌గా జేత్యానాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ 25 కాలనీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. ఎస్టీల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయల కల్పనకోసం అధికారులను, పాలకులను కలిసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్యాణ్‌నాయక్, మంగ్లానాయక్, రమేష్, నూతన కార్యవర్గ సభ్యులు జైపాల్, మండ్ల నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ,బీక్యానాయక్, భాషానగర్, బద్యానాయక్, రమేస్‌నాయక్, రాంలింగం, సూర్యనాయక్, లాల్‌సింగ్, హిమాలాల్,రమేష్,రవి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి.

సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12( ప్రభాత సూర్య ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను నారాయణపురం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాట తప్పి జీఓల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని చూస్తే బీసీ వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భిక్షం, వడ్డేపల్లి రాములు, సాగర్, ఉప్పల శీను, రసాల వెంకటేశ్, రాసాల ఆంజనేయులు, బద్దుల యాదగిరి, ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

### బోనాల ఉత్సవాలను సంతోషంగా నిర్వహించుకోవాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ఆషాడమాసం భోనాల ఉత్సవాలను సంతోషంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో లక్ష్మిగూడ, మైలార్ దేవ్ పల్లి, వినాయక్ నగర్, పల్లె చెరువు తదితర ప్రాంతాల్లోని అమ్మవార్ల ఆలయం జరిగే ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయాలను బోనాల ఉత్సవాలకు సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు.

### ముషిక్ మహల్ మైసమ్మ ఆలయం వద్ద రోడ్డు పనులు పూర్తి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ముషీక్ మహల్ మైసమ్మ ఆలయం వద్ద రోడ్డు వేయించమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మణికంఠ భక్త సమాజ్ సభ్యులు కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. దీంతో శనివారం రోడ్డు వేయించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మన ముషిక్ మహల్ మైసమ్మ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని మణికంఠ భక్త సమాజ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సమాజం సభ్యులు మాట్లాడుతూ.. ఆలయంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయం చారిత్రాత్మకం


వట్టినాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిపాల్ సింగ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని వట్టినాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిపాల్ సింగ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం పొందడం శుభ సూచికమన్నారు. శనివారం వట్టినాగులపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ చట్టం–2018కి సవరణలు చేయాలని, త్వరలోనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం తీసుకోవడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, తారాసింగ్, పరమల మల్లేష్ యాదవ్, మంగళారం కృష్ణ యాదవ్, బుడాల దర్శన్ ముదిరాజ్, మేకల లక్ష్మణ్ రెడ్డి, గడిల లక్మన్, గోరెంకాల నరసింహ ముదిరాజ్, మంగలి యాదగిరి, మొద్దు సాయిరాం ముదిరాజ్, కొండె సాయికిరణ్ యాదవ్, మంగళారం శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. కార్పోరేషన్ పరిధిలోని తిరుమలహిల్స్ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకరించడంతో శనివారం ఎమ్మెల్యేను కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇటీవల ఎమ్మెల్యే కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారని గుర్తు చేశారు. తిరుమల హిల్స్ కాలనీలో రూ.35 లక్షల రూపాయల వ్యయంతో రోడ్లు త్వరితగతిన పూర్తి చేశారని ఈ మేరకు సంతృప్తి చెందడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇటీవలే బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావించారు. దానికై ఎమ్మెల్యే చేసిన కృషిని కాలనీవాసులు కొనియాడారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ, నిత్యం ప్రజల సమస్యలను తీరుస్తున్న నాయకుడు హరీష్ గౌడ్ ను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిపరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## నేలకొండపల్లి జెడ్పిటిసి బరిలో పసుమర్తి శ్రీనివాస్

–ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున పోటీ



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** రాబోయే జడ్పిటిసి ఎన్నికల బరిలో నేలకొండపల్లి జడ్పిటిసి స్థానములో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ బరిలో ఉంటానని తెలిపారు. పాలకులను ప్రభుత్వ వ్యవస్థలో లోపాలను ప్రశ్నిస్తూ ఆక్రమణలను అక్రమాలను వెలికితీస్తూ నేలకొండపల్లి మండలంలో పసుమర్తి శ్రీనివాస్ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ జాతీయ పార్టీ తరఫున పాలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా పలు కార్యక్రమాలలో యాక్టివ్ గా కొనసాగుతున్నారు. నేలకొండపల్లి జెడ్పిటిసి బరిలో పోటీ చేస్తున్నట్లు మా ప్రతినిధితో తెలిపారు. నిజాయితీగా నిస్వార్థంగా పనిచేస్తానని మండల ప్రజల తమకు ఒకసారి జడ్పిటిసిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఆమ్ ఆద్మీ పోటీ**

పాలేరు నియోజకవర్గంలో నాలుగు జెడ్పిటిసి అన్ని ఎంపీటీసీ అన్ని గ్రామ పంచాయతీలలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున అభ్యర్థులు బరిలో ఉంటారని ప్రజలకు సేవ చేయాలనే తపన నిస్వార్థ రాజకీయంపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ

–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్ జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.పాలనలో జవాబుదారీతనం పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా- గడ్డం వీరస్వామి




**గుండాల,జూలై 12( ప్రభాత సూర్య) :** బహుజన సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కో– ఆర్డి నేటర్ దాగిల్ల దయానంద రావు హాజరయ్యారు. శనివారం గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరస్వామి(సాహు)ని ఆలేరు నియోజక వర్గ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నా మీద నమ్మకం ఉంచి నా ఎన్నికకు కృషిచేసిన బహుజన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నాపై మోపిన బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జోనల్ కోఆర్డినేటర్ కొంగరి బాలరాజు (పెరియార్), జిల్లా ఇంచార్జ్ గంధమల్ల లింగస్వామి, ఆలేరు,భువనగిరి నియోజక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,చిత్రపటాలకు పాలాభిషేకం

**తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్**




**తుర్కయంజాల్,జూలై 12, ప్రభాత సూర్య:** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్,నాయకులు కుంట గోపాల్ రెడ్డి,దాసరి సుధాకర్ రెడ్డి, గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, ఎలిమేటి వెంకట్ రెడ్డి, శ్యామల, గుడ్ల అర్జున్,ఎర్కలి రవి తదితరులు పాల్గొన్నారు.

# 8.46 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం





ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రాంరెడ్డి

**తుర్కయంజాల్,జూలై 12, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీనీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 10, 11, 12, 20వ వార్డుల్లో రూ.8.46 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ పురపాలికగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక మున్సిపాలిటీకి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, గుండపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కుంట గోపాల్‌రెడ్డి,మేతరి అనురాధ దర్శన్,కాకుమాను సునీల్, నారని కవితాశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్,పుల్లగుర్రం కీర్తన విజయానంద్‌రెడ్డి, రేవల్లె యాదగిరి, కొంతం వెంకటరెడ్డి (జానీ), దాసరి సుధాకర్‌రెడ్డి,ఎల్మటి వెంకటరెడ్డి, పన్నాల మధు, పూజారి శంకరయ్యగౌడ్,చెక్క బాలనర్సింహ,బొక్క వంశీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి,డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సురేష్,వార్డ్ ఆఫీసర్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ఆందోల్ మైసమ్మ బోనోత్సవాలు



**చౌటుప్పల్. జూలై 12. ప్రభాత సూర్య** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం , దండు మల్కాపురం గ్రామ పరిధి జాతీయ రహదారి 65 పక్కనగల శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం బోనాల ఉత్సవాళ్లు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు అఖండ దీపారాధన, పుట్ట మన్ను తెచ్చు కార్యక్రమంను కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి ల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి,అత్తాపురం అంజిరెడ్డి,చిట్టంపల్లి జంగయ్య,కంచర్ల ప్రవీణ్ రెడ్డి,సోమ రాఘవేందర్ రెడ్డి,ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్,ఎల్లంకి రమేష్ చారి,శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్,ఫకీరు గణేష్ రెడ్డి,చేపూరి మహేష్,ఈడుదుల లింగస్వామి,పబ్బు కిరణ్ గౌడ్, దేవాలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, సిబ్బంది ఏ సత్తిరెడ్డి, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల హర్షం

క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం

మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు




నల్లగొండ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి మంతుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవడం సాహోసోపేతే నిర్ణయమని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శంకర్, జూలకంటి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు, శ్రీనివాస్, ఆమీర్, గంగుల సైదులు, సమద్, కత్తుల కోటి, ఇబ్రహీం, గురిజ వెంకన్న, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్, మామిడి కార్తీక్, జహంగీర్ బాబా, గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, వజ్జ రమేష్ యాదవ్, నల్లగొండ అశోక్, తదితరులు పాల్గొన్నారు

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ పరంగా మైనార్టీలకు అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు –యండి. రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి.రహీం షరీఫ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో మైనార్టీలకు అన్ని విధాలుగా రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరిగింది అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో మళ్ళీ మనకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే రిజర్వేషన్ ప్రకారం న్యాయం జరుగుతుంది అని ఆశాభావంతోఅన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం స్పందించి మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ముస్లిం మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి, జెడ్పిటిసిలుగా ముస్లింమైనార్టీల రిజర్వేషన్ ప్రకారం ఎన్నికల్లోపోటీచేయడానికి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నాను.

## యువ ఎలక్ట్రిషన్- ఓప్లంబర్ నూతన కమిటీ ఎన్నిక



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల యువ ఎలక్ట్రిషన్%఑%ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బైకని శంకరయ్య, ఉపాధ్యక్షులుగా రాపర్తి గోవర్ధన్, చుక్క వంశీ, ప్రధాన కార్యదర్శిగా సోలాపురం తులసీదాస్, బండి శ్రీను, కోశాధికారిగా పొట్ట గణేష్, జక్కిడి విజయ్, కార్యవర్గ సభ్యులుగా జనగాం గిరిబాబు, అచ్చిని రవి, మంచాల చంద్రయ్య, అఖిల్, హతిక్, చుక్క అశోక్, మొగుదాల సాయి, రాజు, రవి, జోహార్,దత్తు, లింగస్వామి, శికిలమెట్ల నితిన్,అచ్చిని ప్రవీణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి, జూలై 12 (ప్రభాత సూర్య) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కోనిగాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజలతో మమేకమవుతున్న యువ నేత శివ చౌదరి

ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు భరోసా గా నిలుస్తున్న కెపిహెచ్బి డివిజన్ యువ నాయకుడు



**కూకట్ పల్లి, జూలై 12 (ప్రభాత సూర్య) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి డివిజన్ పరిధిలో ప్రజల మద్దతు మీదే ఎదుగుదల సాధిస్తున్నరు యువ కాంగ్రెస్ నాయకుడు శివ చౌదరి. నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ, సమస్యలు ఎదురైన ప్రతిసారీ “నేనున్నా” అనే నినాదంతో ముందడుగు వేస్తున్నారు. ప్రజా సేవకే ప్రాధాన్యత ఇస్తూ, రాజకీయ ప్రయోజనాలకంటే మానవీయ విలువలకు పెద్దపీట వేస్తున్న ఆయన ఇటీవల మరొకసారి తన పెద్దమనసును చాటుకున్నారు. ఇటీవల యువ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రణతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శివ చౌదరి, వారి నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అవసరమని గుర్తించి, రూ.10,000 సాయం అందజేశారు. కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కనిపిస్తూ, మాటలకంటే చేతలతో ముందుంటూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారు. ఇంతకుముందు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న దళితి రత్న అవార్డు గ్రహీత, ఎస్సీ ఎస్టీ ప్రెసిడెంట్ బాబ్జీ కుమార్‌కు హాస్పిటల్‌లో అత్యవసరంగా రూ.1,42,000 తన సొంత డబ్బుతో చెల్లించి, ఆసుపత్రిలో తగిన చికిత్స జరిగేలా చూసి కుటుంబ సభ్యుడిగా ఉన్నారు. ఈ విషయం పెద్దగా బయటపడకుండా, ప్రచారానికి దూరంగా ఉండే శైలిలో ఆయన సహాయాన్ని అందించారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా సహాయ హస్తం అందించడంలో శివ చౌదరి ముందుంటారు. సేవ కోసమే రాజకీయం అనిపించేలా ఆయన ఎదుగుతున్నారు. నియోజకవర్గంలో ‘నేనున్నా నీకు’ అనే మాటే ప్రజల నోళ్లలో నానుతోంది. క్రమంగా యువతలో విశ్వాసం పెంచుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెంచేలా తన పాత్రను బలంగా నిలబెట్టుకుంటున్న ఆయన సేవా కార్యక్రమాలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## బీసీ గురుకుల పాఠశాల,కళాశాలలో గెస్ట్ టీచర్లకు ఆహ్వానం

**హైదరాబాద్ డిసిఓ కే వెంకట్రావు**




**చౌటుప్పల్. జులై 12.ప్రభాత సూర్య :** హైదరాబాద్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని బీసీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల్లో తాత్కాలిక పద్ధతిలో అతిథి ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎం.జె.పి.టి.బీసీ డబ్ల్యూ, ఆర్.ఈ.ఐ.ఎస్,డిసిఓ కే. వెంకటరావు శనివారం పత్రికకి ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు. మ్యాథమెటిక్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ,బోటనీ,జువాలజీ, సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు దరఖాస్తులను ఈ నెల 11 నుంచి 14 తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు.పోస్ట్ గ్రాడ్యుయేషన్ తోపాటు బిఈడి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు.అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను బీసీ బాలికల గురుకుల పాఠశాల,ఎంఆర్ఆర్ కాంప్లెక్స్ సహారా క్యాంపస్ గేట్ నెంబర్ 1,డోర్ నెంబర్ 6, మన్సూరాబాధ్, రంగారెడ్డి జిల్లాలో అభ్యర్థులు తమ దరఖాస్తులను అందజేయాలని డిసిఓ కే వెంకట్రావు తెలిపారు.

## తెలంగాణ చారిత్రాత్మక నిర్ణయం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 12( ప్రభాత సూర్య )** ప్రజా పరిపాలన కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని ఉప్పల లింగస్వామి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ,ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాంగపరంగా అన్ని హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ది అని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

## క్రైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీలో 65 సెటర్ల వేలం పాట

**ఆసక్తి కలిగిన వారు రూ. 30 వేలు డిడి రూపంలో డిపాజిట్ చేయాలి**

**టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు**








**కుత్బుల్లాపూర్, జులై 12 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలో గల క్రైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీలో ఈనెల 15 తారీఖున 65 షేటర్లు వేలంపాట జరగనున్నట్లు టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి మాట్లాడుతూ ఈ వేలం పాట ఈనెల 15న జరుగుతుందని, ఈ వేలం పాటలో సొసైటీ సభ్యులే కాకుండా ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని అన్నారు. క్రైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ లో65 షటర్లు ఉన్నాయని, ఈ వేలం పాట పాడేవారు టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ పేరు మీద రూ. 30000 వేలు డిడి రూపంలో కట్టి వేలంపాటలో పాల్గొనాలని అన్నారు. ఈ డిడి ని ఈనెల 14వ తారీకు వరకు కట్ట వచ్చునని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి.9951335597, 70756774569, 9666699013, 7989154946, 9100906448.

## మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం

**కల్తీ కల్లు ఘటన బాధాకరం : మంత్రి జూపల్లి**

**వికారాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, తదితరులు పాల్గొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు ఘటన చోటు చేసుకోవడం బాధాకరం. ఈ ఘటనకు బాధ్యులైన ఎక్సైజ్ అధికారిని సస్పెండ్ చేశాం . కల్లు దుకాణాలను సీజ్ చేయడం జరిగింది . నిందితులను వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు . కల్తీ కల్లు ఘటనలను ఉపేక్షించేది లేదని అన్నారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉంది . దీన్ని అరికట్టడానికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది . గౌడ సోదరుల సంక్షేమం, జీవన ఉపాధి కోసం పెద్ద ఎత్తున ఈత, తాటి చెట్లను నాటే కార్యక్రమం చేపడుతాం .ప్రభుత్వ స్థలాల్లో, కాల్వ గట్లపై ఈత, తాటి చెట్లను నాటుతాం. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించి ఎక్సైజ్ శాఖకు అదనపు నిధులు కేటాయించాలని కోరతాం . ఈత, తాటి ఉప ఉత్పత్తులైన నీరా లాంటి వాటి విక్రయాలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం. మాదక ద్రవ్యాలు జీవితానికి, సమాజానికి ప్రమాదకరం. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం.త్వరలోనే రాష్ట్రస్థాయి సమీక్ష నిర్వహిస్తాం. నిందితులపై కేసులు నమోదు చేసి, రిమాండ్ కు పంపి చేతులు దులుపుకోవడం

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే వరకు పోరాటం : కేతూరి శివన్న

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి ? గోపి రజక**

**మహబూబ్నగర్, జూలై 12( ప్రభాత సూర్య)** రజక నాయకులు 78 సం.లుగా ఎస్సీ రిజర్వేషన్ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ఉన్నారు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న,జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న దోభీలను భిన్న రిజర్వేషన్లు కల్పించడం చాలా అన్యాయమని కాబట్టి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఒకే రిజర్వేషన్ క్రిందకు తీసుకొచ్చి రజకులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ రజకుల చిరకాల వాంఛ ఐనా ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో లేవనెత్తిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలుగు రాష్ట్రాలలో రజకుల సత్తా ఏంటో చూపెడతామని స్థానిక సంస్థల్లో మా ఓటుతో సమాధానం



చెబుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సతీష్ కుమార్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబూబ్,పట్టణ కార్యవర్గ సభ్యులు నర్సిములు, లక్ష్మణ్, రాజు మరియు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్ పేరుతో కొత్త డ్రామా

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**రాజపేట, జూలై 12( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ఓసీల సంఖ్యను పెంచుకోవడం జరిగిందని బీసీ కులగలను పేరుతో 160 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తప్పుల తడకగా బీసీల శాతాన్ని తక్కువ చేశారు. నిండు అసెంబ్లీలో బీసీల 42 శాతం అని తీర్మానం చేసి ఇప్పుడు ఆర్డినెన్స్ అని కొత్త డ్రామాకు తెర లేపారు, స్థానిక సంస్థలను ఎదుర్కొనే దమ్ము లేక ఆర్డినెన్స్ తీసుకురావడంతో న్యాయ పరమైన సమస్యలు తలెత్తి కోర్టుకు వెళితే స్థానిక సంస్థలను నిలిపివేయవచ్చు అనేటువంటి ఆలోచనతో ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను ఒక ఆట వస్తువుగా పరిగణిస్తుంది, చివరికి కాంగ్రెస్ పార్టీ బీసీలకు మొండి చేయి ఇచ్చి తొండి చెయ్యి చూపెట్టింది.. రిజర్వేషన్ అమలు కావాలంటే తమిళనాడు రాష్ట్రం తరహా లో 9 వ షెడ్యూల్ లో చేర్చడం బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ సంధిల భాస్కర్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, జలసాధన సమితి



అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, బీసీ సంఘం మండల నాయకులు గోపగాని యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగుని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, ఆత్మ డివిజన్ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్ రెడ్డి, మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు పిఎసిఎస్ డైరెక్టర్ మరల నాగరాజు, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము పాండ్, కర్రె కనకయ్య,గంధ మల్ల సురేష్, యువ నాయకులు వరివడ్ల బాలకృష్ణ, విష్ణు,మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు

# మంత్రి అనుచరుల ఆగడాల పరాకాష్ట కరుణాకర్ ఆత్మహత్యయత్నం

**ప్రభాత సూర్య నల్గొండ** నల్లగొండ మున్సిపాలిటీలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగించి వేధింపులకు గురి చేస్తున్న మంత్రి అనుచరులు మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ల ఆగడాలకు పరాకాష్ట ఔట్సోర్సింగ్ ఉద్యోగి కరుణాకర్ ఆత్మహత్య ప్రయత్నం అని మాజీ కౌన్సిలర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, అన్నారు. శనివారం సుందరయ్య భవన్ లో మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి మంత్రి ఇంటి ముందు ఆత్మహత్నం ఘటనపై వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సందర్భంలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ పనుల నుండి ఆపుతూ నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం, పనుల నుండి తొలగించడం, లక్షల రూపాయలు వసూలు చేస్తూ కొత్తవారిని పనిలో పెట్టుకోవడం నలగొండ మున్సిపాలిటీలో నిత్య కృత్యమైందని అన్నారు.




కరుణాకరు మాత్రమే కాదు ఇంకా అనేకమంది అక్రమంగా తొలగింపబడి కాంట్రాక్టర్ల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగు తున్నారని అన్నారు. కార్మికులను తొలగించిన సందర్భాలలో మంత్రి అనుచరులను కలిసిన పని లో పెట్టుకోకపోవడం, మునిసిపల్ కార్యాలయంలో కరుణాకర్ భార్య ఔట్సోర్సింగ్ పద్ధతి లో స్వీపర్ గా చేస్తున్న ఆమెకు అతి తక్కువ వేతనం 8 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఆమెను కూడా ఈ నెల లో తొలగించారు . కాంట్రాక్టర్ల వేధింపులు, అధికారుల నిర్లక్ష్యం మూలంగా విసుగు చెంది కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు తప్ప వేరే దురుద్దేశం లేదని అన్నారు. సమగ్ర విచారణ జరిపి కరుణాకర్ ను వేధింపులకు గురిచేసిన కాంట్రాక్టర్ ,అధికారులపై చర్యలు తీసుకోవాలని అక్రమంగా తొలగించిన కార్మికుల అందరిని తిరిగి విధులకు తీసుకొని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యడల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పట్టణ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఆలయాల అభివృద్ధి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో ఒక్క కొత్త ఆలయం కు కూడా నిధులు ఇవ్వలేదు.ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు పత్రాలు తీసుకొచ్చిన,నియోజకవర్గం నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు.ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు బీరప్ప టెంపుల్ - అనంత సాగర్ - 32లక్షలుసీతా రామ చంద్ర స్వామి టెంపుల్ - రాఘవా పూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం - రావూరుకుల 50లక్షలు మొత్తం గా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని చెప్పారు.. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకి ఆలయాల ప్రతినిధులకు మంజూరు పత్రాన్ని అందజేశారు త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానని చెప్పారు.

## తూర్పు కాపు సామాజిక వర్గనీతో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం తూర్పు కాపు సామాజిక వర్గనీ తో పాటు తొలగించిన 27 కులాలను త్వరగా బిసి జాబితా లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర తూర్పు కాపు సంఘం మరియు 27 కులాల జేఏసి ఉపాధక్షులు మ టిపిసిసి లేబర్ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మి నారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటికి మొత్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి జాబితాలో తూర్పు కాపు సామాజిక వర్గం తో పాటు తొలగించిన 27 కులాలు ఉండేవి గత కె సి ఆర్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి వారి రిపోర్ట్ ఆధారంగా 27 కులాలను బిసి జాబితా నుండి తొలిగించింది, తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో అత్యధికంగా వలస వచ్చిన వారు ఉన్నారు గత కె. సి.ఆర్. ప్రభుత్వనీ నిర్ణయాల వల్ల తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాల వారు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వారు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువ శాతం వెనుకబడి ఉన్నారు విద్య, ఉపాధి, రిజర్వేషన్లకు, ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రయోజనాలను పొందాలంటే తిరిగి తొలగించిన 27 కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమిషన్ కి కూడ 27 కులాల,జె ఏ సి ఆధ్వర్యంలో 27 కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు కూడ అందజేశాము దీనికి బిసి కమిషన్ విచారణ చేసి అభిప్రాయ సేకరణ దాదాపు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ జనతానగర్ చిత్తరమ్మా గుడి దగ్గర జరిగిన బహిరంగ సభ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధికంగా నివసించే తూర్పు కాపులతో పాటు తొలగించిన 27 కులాలను తిరిగి బిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినందున వారు సానుకూలంగా స్పందించి కాంగ్రెస్

# సంక్రాంతికి రఫ్ఫాడించడమే ఇక..!



మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర చిత్రంకి సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ లేవు. కాని దాని తర్వాత సెట్స్ పైకి వెళ్లిన అనీల్ రావిపూడి చిత్రానికి సంబంధించి ఆసక్తికర అప్‌డేట్స్ సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. ఈ సినిమా ఏ స్థాయిలో హైప్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మెగా అభిమానుల్లోనే కాకుండా, తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌పై వదంతులు జోరుగా వినిపిస్తున్నాయి. మెగాస్టార్ ఈ సినిమాలో తన అసలు పేరు 'శివశంకర్ వరప్రసాద్' పేరుతో పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సంక్రాంతి రిలీజ్ కావడంతో పండుగ నేపథ్యానికి తగ్గట్టుగా టైటిల్ ఉంటుందంటూ ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే డిఫరెంట్ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు ఇండస్ట్రీ టాక్. ఇంకా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ టైటిల్‌తో చిరు మంచి హిట్ కొట్టడం గ్యారెంటీ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాకి మరో హైలైట్.. విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్. ఇటీవలే ఈ విషయాన్ని వెంకటేష్ స్వయంగా ప్రకటించారు. చిరంజీవి పాత్ర డ్రిల్ మాస్టర్ శివశంకర్ వరప్రసాద్ అని తెలిసినప్పటి నుంచి వెంకటేష్ పాత్రపై కూడా ఆసక్తి పెరిగిపోయింది. ఇప్పటికే ముస్సోరిలో కీలక సీన్లు షూట్ కాగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఆగస్ట్ 22న చిరంజీవి బర్త్‌డే సందర్భంగా చిత్రబృందం భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసింది. అదే రోజు టైటిల్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్ వీడియోను విడుదల చేయనున్నారట. అయితే దీనికి సంబంధించి భారీ వేడుకని ప్లాన్ చేస్తున్నారని, అలానే ప్రమోషనల్ కార్యక్రమాలని కూడా పెద్ద ఎత్తున నిర్వహించాలని అనుకుంటున్నట్టు తెలుస్తుంది. ఈ మూవీపై క్రేజ్ ఎలా ఉందంటే%ా% షూటింగ్ పూర్తికాకముందే ఓటీటీ హక్కులు అమ్ముడుపోయాయి. అమెజాన్ ప్రైమ్ వీడియో దాదాపు రూ. 55%-%60 కోట్ల మధ్య డీల్ క్లోజ్ చేసినట్టు ఫిల్మ్ నగర్ టాక్. చిరంజీవి , అనిల్ రావిపూడి కాంబినేషన్‌పై ఉన్న నమ్మకంతోనే ప్రైమ్ ఈ బిగ్ డీల్‌కు ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుండగా, కేథరిన్ ట్రెసా, గణేష్, బలగం మురళీధర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు .. ఈ భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

# మూడు నిమిషాల పాటకు రూ. 2కోట్లు




చాలా మంది హీరోయిన్ చిన్న వయసులోనే హీరోయిన్స్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతు న్నారు. అలా వచ్చిన వారు ఇప్పుడు సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఒకరు. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగుపెట్టింది. కేవలం 14 ఏళ్ల వయసులోనే హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె అందరూ హీరోలకు ఆమె ఫెవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. యంగ్ హీరోలందరూ ఆమెనే మొదటి ఛాయిస్ గా తీసుకుంటున్నారు. ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసిన ఆమె పేరే వినిపిస్తుంది. ఇంతకూ ఆ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? సినిమాల్లో హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే ఇప్పుడు స్పెషల్ సాంగ్స్ తోనూ అదరగొడుతుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో గుర్తుపట్టారా.? ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కన్నడలోనే పలు సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిల్మ్ పెళ్లి సందడి (2021)తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పెళ్లి సందడి విజయం తర్వాత శ్రీలీలకు తెలుగు చిత్రాలలో పలు ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం శ్రీలీల చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. పెళ్లి సందడి తర్వాత ధమకా సినిమాలో నటించింది. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మాన్, గుంటూరు కారం, నితిన్ రాబిన్ హుడ్ చిత్రాల్లో నటించింది. వీటిల్లో గుంటూరు కారం, భగవంత్ కేసరి కాస్త బాగా ఆడాయి. పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తుంది ఈ బ్యూటీ. అలాగే కిరిటీ హీరోగా నటిస్తున్న జూనియర్ సినిమాలోనూ నటిస్తుంది. అలాగే రీసెంట్ గా పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఈ సాంగ్ కోసం రూ.2కోట్లు అందుకుంది ఈ చిన్నది.

# ఎద పరువాలతో అదితి బుధతోకి గ్లామర్‌షో అదుర్స్



# ఒకేసారి నాలుగు పాత్రల్లో అల్లు అర్జున్



ఇంటర్నెట్‌డెస్క్: అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. '%ూూ% 22' (వర్కింగ్ టైటిల్)గా ఇది ప్రచారంలో ఉంది. ఇందులో అల్లు అర్జున్ రోల్‌కు సంబంధించిన కొన్నిరోజులుగా కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయన రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారని మొదట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికర వార్త సినీ ప్రియులను ముఖ్యంగా అల్లు అర్జున్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ మూడు తరాలకు చెందిన నలుగురు వ్యక్తుల పాత్రల్లో కనిపించనున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ మేరకు తాత, తండ్రి, ఇద్దరు కుమారులుగా ఆయన స్క్రీన్‌పై సందడి చేయనున్నారని టాక్. అట్లీ ఐడియాకు ఫిదా అయిన బన్నీ సైతం ఆయా లుక్స్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. మరోవైపు, హీరో లుక్స్‌కు సంబంధించి టీమ్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ తాజాగా వచ్చిన కథనాలు నిజమైతే.. ఒక సినిమా కోసం విభిన్నమైన పాత్రల్లో అల్లు అర్జున్ నటించడం ఇదే తొలిసారి కానుండటం విశేషం. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ ఈ సినిమా కోసం రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఇది నిర్మితం కానుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇందులో మొత్తం ఐదుగురు హీరోయిన్స్ నటించనున్నట్లు టాక్. అందులో ఒకరు దీపికా పదుకొణె అని టీమ్ స్పష్టతనిచ్చింది. మిగిలిన హీరోయిన్స్‌కు సంబంధించి జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక, భాగ్యశ్రీ బోర్సే పేర్లు వినిపిస్తున్నాయి. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది.ఖ

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.